
ధర్మించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడుకు ఘన నివాళులు

చిత్తూరు, నవంబర్ 28 (వార్తాప్రభ) : దివంగత మాజీ శాసనసభ్యులు,తమ్ముడు రామ్మూర్తి నాయు డు కర్మక్రియల్లో సీఎం చంద్రబాబు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. అదే విధంగా చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి రాష్ట్ర మంత్రులు వ్యవ సాయ, రెవిన్యూ శాఖ కె.అచ్చెన్ననాయుడు, అనగాని సత్యప్రసాద్, శాసనసభ్యులు పలమనేరు, పీలేరు, పూతలపట్టు, చంద్రగిరి, సత్యవేడు, పొన్నూరు దూళిపాళ్ల నరేంద్ర, పులిపర్తి నాని, ఎన్ అమరనాథ్ రెడ్డి, ఎన్.కిషోర్ కుమార్ రెడ్డి, మురళీమోహన్, ఆదిమూలం చిత్తూరు మాజీ ఎం ఎల్ సి దొరబాబు కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి మరియు కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

సంపుటి : 23 | సంచిక : 240 | ది. 29-11-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి

● పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి ● విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి ● జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం ● వసతిగృహాల్లో తరచూ ఘటనలో చోటుచేసుకోవడంపై సీఎం ఆగ్రహం ● బాధ్యులైన వారిపై వేటు వేయాలని ఆదేశాలు

హైదరాబాద్,నవంబర్ 28 (వార్తాప్రభ) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని, అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటు చేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేం దుకు డైట్ ఛార్జీలు పెంచిన విష యాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని, వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

లోక్ సభలో అన్నాచెల్లెళ్లు.. పెద్దల సభలో అమ్మ

● పార్లమెంట్ కు కలిసి రానున్న ముగ్గురు గాంధీలు ● ఎంపీగా ప్రమాణం చేయనున్న ప్రియాంక
● పార్లమెంట్ లో భార్యాభర్తలు, తండ్రీకూతుళ్లు

న్యూఢిల్లీ, నవంబర్ 28 (వార్తాప్రభ) : పార్లమెంట్ లో గురువారం అరుదైన సంఘటన చోటుచేసుకోనుంది. ఒకే ఫ్యామిలీ నుంచి ముగ్గురు సభకు హాజరుకానున్నారు. ఇప్పటికే ఇద్దరు సభలో కొనసాగుతుండగా.. మరో సభ్యురాలు నేడు వచ్చి చేరనుంది. నెహ్రూ- గాంధీ ఫ్యామిలీ నుంచి ముగ్గురు పార్లమెంట్ లో అధికారికంగా ఆసీనులుకానున్నారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తోడుగా వయనాడ్ ఉప ఎన్నికల్లో గెలిచిన ప్రియాంక గాంధీ గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సోనియా గాంధీ పెద్దల సభలో ఉండగా.. అన్నాచెల్లెళ్లు రాహుల్, ప్రియాంక లోక్ సభలో కూర్చోనున్నారు. ఒకే ఫ్యామిలీ నుంచి ఇలా ముగ్గురు పార్లమెంట్ లో ఉండడం అరుదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. లోక్ సభలో భార్యాభర్తలు (అఖిలేశ్ యాదవ్, డింపుల్ యాదవ్), రాజ్యసభలో తండ్రి (శరద్ పవార్), లోక్ సభలో కూతురు (సుప్రియా సూలె) ఇప్పటికే పార్లమెంట్ లో ఉన్నారు. కాగా, అఖిలేశ్ యాదవ్ కజిన్స్ అక్షయ్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్ కూడా లోక్ సభ సభ్యులుగా కొనసాగుతున్నారు.

ప్రగతిపథంలో కేడీసీసీ బ్యాంకు

● వరుసగా పదేళ్ల నుంచి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం ● కేంద్ర హోం మంత్రి అమిత్ షా నుంచి అవార్డు అందుకున్న చైర్ పర్సన్, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సీఈవో శ్యాం మనోహర్

మచిలీపట్నం,నవంబర్ 28 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రగతి పథంలో పయనిస్తోంది. జాతీయ స్థాయిలో గత పది ఏళ్లుగా ఉత్తమ బ్యాంకుగా ముందు వరుసలో కేడీసీసీ బ్యాంకు నిలుస్తోంది. దేశ వ్యాప్తంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు 360 ఉన్నాయి. జాతీయ స్థాయిలో ఈ బ్యాంకులన్నిటిలో బ్యాంకింగ్ సేవలకు సంబంధించి అన్ని రంగాల్లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ లో ఈ ఏడాది కూడా ద్వితీయ స్థానం లభించింది. ఈనెల 26 వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఉత్తమ అవార్డును బ్యాంకు చైర్ పర్సన్, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సీఈవో శ్యాం మనోహర్ లు అందుకున్నారు. భారతదేశంలో రెండో స్థానం లభించడం కృష్ణాజిల్లా గర్వించదగ్గ విషయమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ శ్యామ్ మనోహర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అధికారులు, ఉద్యోగులు, వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందేలా ఉద్యోగులకు దిశా నిర్దేశం చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ నిరంతరం కృషి చేస్తున్నారు. దీంతో వాణిజ్య బ్యాంకులు సేవల కన్నా కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలు మెరుగ్గా ఉండటంతో ఖాతాదారులు డిపాజిట్లు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. సీఈఓ శ్యాం కుమార్ నాయకత్వంలో అత్యున్నతమైన ప్రతిభ కనబరిచినందుకు రెండుసార్లు జాతీయ స్థాయిలో ఉత్తమ బ్యాంకు అవార్డులు అందుకున్నారు. బ్యాంకు రుణాల్లో 70 శాతం వ్యవసాయ రంగానికి అందిస్తోంది మిగిలిన 30 శాతం చేతి వృత్తులు, చిరు వ్యాపారాలు చేసుకునే వారితోపాటు రైతు కుటుంబంలోని వారికి ఉన్నత చదువులు కోసం విద్యా రుణాలు కూడా అందిస్తోంది. కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు కింద ఉమ్మడి జిల్లాలో 57 బ్యాంకు శాఖలు, 525 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. బ్యాంకులో 5 లక్షల పైబడి ఖాతాదారులు ఉన్నారు. బ్యాంకు టర్నోవర్ రూ.11,800 కోట్లు ఉంటే డిపాజిట్లు రూ.3,200 కోట్లు ఉన్నాయి. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలు కింద రూ.8 వేల కోట్లు అందజేస్తోంది. బ్యాంకు రుణాలు రికవరీ శాతం కూడా సంతృప్తికరంగా ఉంది. అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడం ఫలితంగా జాతీయ స్థాయిలో ఉత్తమ బ్యాంకుగా అరుదైన గౌరవాన్ని కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు అందుకోవడం జిల్లా రైతాంగానికి ఎంతో గర్వకారణంగా ఉంది.

జ్యోతిరావు ఫూలే స్ఫూర్తితో చంద్రబాబు పాలన

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

● బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు
● ఏపీ చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ.39 వేల కోట్లు కేటాయింపు
● విద్యతో పాటు స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత
● పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత శిక్షణలు
● బీసీలను అణగదొక్కిన జగన్
● జ్యోతీరావు పూలేకు మంత్రి సవిత ఘన నివాళులు

తిరుపతి,నవంబర్ 28 (వార్తాప్రభ) : మహాత్మా జ్యోతీరావు పూలే స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని, ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వెనుకబడిన తరగతుల వారికి రూ.39 వేల కోట్లపైగా నిధులు కేటాయించడమే ఇందుకు ఉదాహరణ అని, చంద్రబాబు రాకతో బీసీలకు మంచిరోజులు వచ్చాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహనీయుడన్నారు. ఆయన స్ఫూర్తితోనే అన్న ఎన్టీఆర్...టీడీపీని స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములు చేశారన్నారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఎన్టీఆర్ బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబునాయుడు తన పాలనలో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బీసీలు ఆర్థికంగా బలపేతమయ్యేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

బీసీలను అణగదొక్కిన జగన్.. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారిని జగన్ తీవ్రంగా, అన్ని రకాలుగా అణగదొక్కారని మంత్రి సవిత మండిపడ్డారు. ఒకవైపు బీసీ సబ్ ప్లాన్ నిధులు పట్టించడమే కాకుండా మరో వైపు బీసీ బిడ్డల చదువుకు విఘాతం కలిగేలా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన 70 నుంచి 80 శాతం భవనాలను కూడా పూర్తిగా నిలిపేశారన్నారు. హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ బిల్లులను సైతం చెల్లించలేదన్నారు. జగన్ కు ప్రభుత్వ కార్యాలయాలకు రంగుల వేయడంపై ఉన్న శ్రద్ధ భవనాల నిర్మాణాలు పూర్తిచేయడంపై లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

బీసీలకు మంచి రోజులొచ్చాయి... మరోసారి సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో బీసీలకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని మంత్రి సవిత తెలిపారు. అధికారంలోకి వచ్చిన 5 నెలల కాలంలోనే బీసీల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. ఏపీ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రూ.39 వేల కోట్లను సీఎం చంద్రబాబు కేటాయించారన్నారు. గత ప్రభుత్వం బీసీ బిడ్డలకు బకాయి పడిన డైట్, కాస్మోటిక్ బిల్లులు చెల్లించామన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించామన్నారు. నూతనంగా ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు సీఎం చంద్రబాబు నిధులు కూడా మంజూరు చేశారన్నారు.

మహాత్మా జ్యోతి బా ఫూలే సమాజానికి అందించిన సేవలు ఎనలేనివి : సిఎస్ నీరబ్ కుమార్

అమరావతి,నవంబర్ 28 (వార్తాప్రభ) : సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన,స్త్రీ విద్యను ప్రోత్సహించడం వంటి పలు సామాజిక అంశాల్లో మహాత్మా జ్యోతి బా ఫూలే అందించిన సేవలు ఎనలేనివని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.జ్యోతిబా ఫూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఫూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు,అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో జ్యోతిబా ఫూలే చేసిన కృషి ఎనలేనిదని అన్నారు.ఫూలే బాల్య వివాహాలను వ్యతిరేకించారని వితంతు పునర్వివాహాలు చేసుకునే హక్కును సమర్థించారని పేర్కొన్నారు.ఆనాడు సమాజంలో సాంఘిక సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు,అట్టడుగు వర్గాలను ఐక్యం చేసేందుకు మరియు కుల వ్యవస్థ కారణంగా ఏర్పడిన సామాజిక ఆర్థిక అసమానతలను తిప్పికొట్టేందుకు 1873లో 'సత్యశోధక్ సమాజ్' ("సత్యం అన్వేషకుల సంఘం") అనే సంస్కరణ సమాజాన్ని మహాత్మా జ్యోతిబా ఫూలే స్థాపించారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఈసందర్భంగా గుర్తు చేశారు. అదే విధంగా మత విద్వేషాలు ద్వారా ఎంత మోసానికి గురవుతున్నారో బడుగు వర్గాలకు తెలియజేసేందుకు 'తృతీయరత్న'వంటి నాటకాలు,పలు కవితలను జ్యోతిబా ఫూలే వ్రాసారని అన్నారు.అంతేగాక ఆయన వ్రాసిన 'గులాంగిరి' వంటి గ్రంధాలు ఆనాటి సమకాలీన సమాజపు పోకడలకు అద్దం పట్టాయని పేర్కొన్నారు.వితంతువులు,అనాధ మహిళలు, శిశువులకు జ్యోతిబా ఫూలే ప్రత్యేకంగా శరణాలయాలు స్థాపించారని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.

వైద్య విద్యార్థుల హాజరు శాతంపై ప్రిన్సిపాళ్లు దృష్టి సారించాలి

● సమర్థులైన వైద్యుల్ని సమాజానికి అందించాలి ● కళాశాలకు జాతీయ స్థాయి ర్యాంకింగ్ లపై శ్రద్ధ పెట్టకపోవడం పట్ల మంత్రి ఆవేదన ● ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లతో వర్చువల్‌గా వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష

అమరావతి, నవంబర్ 28 (వార్తాప్రభ) : ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య విద్యా బోధనలో ప్రమాణాలు పెంచడం ద్వారా సమర్థులైన డాక్టర్లను సమాజానికి అందించినవారవుతారని, ప్రమాణాల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని మంత్రి స్పష్టం చేశారు. ప్రమాణాల్ని పాటించడం ద్వారా, ఇక్కడ చదివిన వైద్య విద్యార్థులు ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచినవారవుతారన్నారు. వైద్య విద్యార్థుల హాజరు శాతంపై ప్రిన్సిపాళ్లు ప్రత్యేక దృష్టిని సారించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లతో బుధవారం నాడు వెలగపూడి ఏపీ సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా సమీక్షించారు. వైద్య కళాశాలల్లో బోధకుల హాజరు శాతం కూడా పక్కాగా ఉంటేనే సమర్థులైన వైద్యులను సమాజానికి అందించగలుగుతారని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. మిగతా విద్యార్థులతో వైద్య విద్యార్థుల్ని పోల్చలేమని, మెరుగైన ఆరోగ్య సంరక్షణలో వీరు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని మంత్రి అన్నారు. మన రాష్ట్రంలో వైద్య విద్యా ప్రమాణాలు ఏమేరకు ఉన్నాయో అంచనా వేసుకోవడం ద్వారా మనం ఏ స్థాయిలో ఉన్నామనే విషయం అవగతమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇచ్చే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ సాధించేందుకు ప్రయత్నాల్ని ముమ్మరం చేయాలని, ర్యాంకింగ్ పొందడం వల్ల వైద్య కళాశాలల ప్రతిష్ట మరింత పెరుగుతుందన్నారు. ర్యాంకింగ్ పట్ల వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు దృష్టిపెట్టకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని మంత్రి ఆవేదన వెలిబుచ్చారు. ఎన్ఏబీహెచ్ అక్రిడిటేషన్ పొందేందుకు కూడా కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ జర్నల్స్‌కు పరిశోధన సంబంధింత వ్యాసాలను పంపించాలని, పరిశోధనా విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్లకు మంత్రి సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో రాష్ట్రంలో 40 మెడికల్ కాలేజీలుండగా, దాదాపు 6500 మంది వైద్య విద్యార్థులున్నారనిబీ క్లినికల్, నాన్ క్లినికల్ విభాగాల్లో దాదాపు 3000 మంది పీజీ విద్యార్థులున్నారని మంత్రి పేర్కొన్నారు. వైద్య విద్య కళాశాల పనితీరుపై ఆరా తీసిన మంత్రి, వైద్య విద్య బోధన, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ప్రిన్సిపాళ్లను మొత్తం 17 ప్రశ్నలు అడిగారు. వైద్య విద్యలో నాణ్యత పెంచేందుకు తక్షణం ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన 5 పనుల గురించి చెప్పాలని కోరారు. వైద్య కళాశాలలపై ప్రజల్లో ఇప్పటికీ విశ్వాసం ఉందన్న సత్యకుమార్ యాదవ్, ప్రజల అంచనాలకు తగ్గట్లుగా అన్ని వైద్య కళాశాలల్లో వైద్య సేవలు అందాలని నిర్దేశించారు. వైద్యులు ప్రజల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతారని చెప్పిన మంత్రి, నాణ్యత లేని వైద్యులను, వైద్య సేవలను ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. మన రాష్ట్రంలో వైద్య విద్య నాణ్యతపై ఎప్పుడైనా మదింపు జరిగిందా అని అడిగిన సత్యకుమార్ యాదవ్, ఆ మదింపులో కనుగొన్న విషయాలు ఏమిటని ప్రిన్సిపాళ్లను ప్రశ్నించారు. వైద్య విద్య నాణ్యత మెరుగుదల కోసం ఇటీవలి సంవత్సరాల్లో తీసుకున్న చర్యలపైనా మంత్రి ఆరా తీశారు. ఒకవేళ మన రాష్ట్రంలో వైద్య విద్యకు 1 నుంచి 10 వరకు రేటింగ్ ఇవ్వాల్సివస్తే, ఏ నంబర్ ఇవ్వొచ్చని ప్రశ్నించారు. దక్షిణ భారతదేశంలో, దేశవ్యాప్తంగా మనం వైద్య విద్యకు ఎలాంటి రేటింగ్ ఇవ్వొచ్చని అడిగారు. ఆల్ ఇండియా ర్యాంక్‌లలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్ర మెడికల్ కాలేజీలు గురించి అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకుల నైపుణ్యాలు, కళాశాలల్లోని బోధన సామగ్రిని అప్‌గ్రేడ్ చేయడానికి ఏయే చర్యలు తీసుకుంటున్నారని మంత్రి ప్రిన్సిపాళ్లను ప్రశ్నించారు. వైద్య వృత్తిని భారీగా డబ్బు సంపాదించే సాధనంగా చూసే బదులు, నైతికత %d% సేవా భావాన్ని ప్రోత్సహించేలా సిలబస్ సమగ్రంగా ఉండేలా చూడాలని చెప్పారు. యూనివర్శిటీ పరీక్షల గురించి కూడా మంత్రి సత్యకుమార్ యాదవ్ అడిగారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, డిఎంఇ డాక్టర్ నరసింహం సమావేశంలో పాల్గొన్నారు.

రైతుకు కనీస మద్దతు ధర కల్పన కూటమి ప్రభుత్వ లక్ష్యం..

● దళారులను ప్రోత్సహించవద్దని రైతులకు మంత్రి సూచన ● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

పెడన,నవంబర్ 28 (వార్తాప్రభ) : రైతు కష్టానికి ప్రతిఫలంగా ధాన్యానికి కనీస మద్దతు ధర అందించడానికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గురువారం మంత్రి కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలసి నియోజకవర్గంలోని తరకటూరు చిట్టిగూడూరు గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ధాన్యం రాశులను పరిశీలించి రైతుల ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. రైతు నుంచి ప్రతి గింజ కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్య తలెత్తినా తన దృష్టికి లేదా అధికారుల దృష్టికి తీసుకురావాలని సమ-స్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా ముందుకు తీసుకువెళుతున్నామని, 24 గంటల లోపే రైతులకు ధాన్యం నగదు వారి ఖాతాలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం అనుకూలమైన నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ జిల్లా వ్యాప్తంగా రైతుకు నచ్చిన మిల్లుకు తమ ధాన్యం అమ్ముకోవచ్చన్నారు. అదేవిధంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గతంలో ఉన్న 17 తేమ శాతం నిబంధనను కొంతమేర సడలించామని, కేవలం ఐదు కేజీల తరుగుతో 24 శాతం వరకు తేమశాతం వెసులుబాటు కల్పించినట్లు మంత్రి తెలిపారు.

మహాత్మ జ్యోతిరావు ఫూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

రామచంద్రపురం,నవంబర్ 28 (వార్తాప్రభ) : ప్రముఖ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సామాజిక తత్వవేత్త,మహాత్మ జ్యోతిరావు ఫూలే వర్ధంతి వేడుకలు రామచంద్రపురం నియోజకవర్గంలోని కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన నిర్వహించారు. రామచంద్రపురం నియోజవర్గంలోని ద్రాక్షారామం కూడలి, రామచంద్రపురంలోని ఉమ్మడి పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు,కూటమి నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు ఫూలే విగ్రహాలకు,చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ జ్యోతిరావు ఫూలే సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాల పీడిత ప్రజల కోసం ఎనలేని సేవలు, త్యాగాలు చేశారని గుర్తు చేశారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం, స్త్రీ జాతి అభ్యున్నతి, విద్య కోసం అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. సామాజిక న్యాయం, విద్య,మహిళా సాధికారత లక్ష్యంగా ఫూలే చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. మహాత్మ జ్యోతిరావు ఫూలే ఆలోచన విధానాలు యావత్ భారతదేశానికి స్ఫూర్తి దాయకంగా, భావితరాలకు,నేటి ఆధునిక సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అనటం అతిశయోక్తి కాదన్నారు. అలాగే కుల వ్యవస్థ నిర్మూలన కోసం, మహిళా లోకం అభివృద్ధి కోసం 'సత్యశోధక్ సమాజ్'ను పూణేలో స్థాపించి ఎనలేని సేవలు అందించారన్నారు. ఫూలే ఆశయాలు, ఆదర్శాలు పాటించడం ద్వారా సమ సమాజాన్ని, సాధికారతను సాధించగలమని రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచుమర్తి బాబురావులు అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ కూటమి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

త్వరతిగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయండి - కోగంటి

కంచికచర్ల,నవంబర్ 28 (వార్తాప్రభ) : తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని పూర్తిగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కలిసి ముందుకు తీసుకెళ్లాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు అధ్యక్షతన బూత్ కన్వీనర్లు నాయకులు కార్యకర్తల సభ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేసిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కంచికచర్లమండలాన్ని రాష్ట్రంలోనినందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలాన్నిప్రథమ స్థానంలో ఉండేలా కార్యకర్త తో పాటు నాయకులు బూత్ కన్వీనర్లు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదులో కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరతిగతిన పూర్తి చేయాలన్నారు. గతంలో టిడిపి సభ్యత్వ తీసుకున్న వారికి రెండు లక్షల వరకు ప్రమాద బీమా సదుపాయం ఉండేదని కార్యకర్తల రక్షణేప్రధాన ధ్యేయంగా దానిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు 5 లక్షల వరకుపెంచారన్నారు, కేవలం 100 రూపాయలు చెల్లించి రెండేళ్ల పాటు బీమా సదుపాయం ప్రతి ఒక్క కార్యకర్తపొందవచ్చునని కోగంటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్త రత్నం తాడపనేని లక్ష్మణరావు గుర్రం రామకృష్ణ నన్నపనేని నరసింహారావు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు వార్డు మెంబర్ గుత్త ఓంకార్ మండల సమైక్య అధ్యక్షురాలు నల్ల నాగులఅరుణ వేమా కిషోర్ షేక్ జానీ, శేషం కనరత్నం బుడ్డి సూర్య ప్రకాష్ దాసరి రాముజంపని రాజేంద్రప్రసాద్ వాసు బర్రె కోపూరు ఫణి నందిగామ నియోజకవర్గ ఐటీడీ పి ప్రధాన కార్యదర్శి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నేత జలసూత్రం శ్రీనివాసరావు

విజయవాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జలసూత్రం శ్రీనివాస్ రావు గురువారం మొగల్రాజపురం లోని ఎమ్మెల్యే బోండా ఉమా నివాసం నందు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని ఆకాంక్షించి వైసీపీ నేతలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామం అని పేర్కొన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో రానున్న కాలంలో మరిన్ని చేరికలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండే నాయకులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన వారు కూడా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

శ్రీ వాసవి క్షేత్రంలో కాశీ విశ్వేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన

పెడన,నవంబర్ 28 (వార్తాప్రభ) : పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము లోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయము నందు గోపూజ, గణపతి పూజ, మహాన్యాసం కుంకుమ పూజ లక్ష బిల్వార్చన పూజ కార్యక్రమాలను పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత దంపతులచే శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు రుత్విక్కులు చావలి సత్యనారాయణ స్వర్ణ తేజ సిస్టు శ్రీ హర్ష ఆకెళ్ళ శివ స్వర్ణ సుబ్బారావు, లంక హనుమంతు, మామిడిపల్లి మల్లి అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెడన పట్టిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి పెడన పట్టణ పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకుని మంత్రపుష్ప తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ సభ్యులు జల్లూరి గంగ భవాని పొట్టూరి లక్ష్మి కొల్లిపర పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు ఫూలే వర్ధంతి సంధర్భంగా ఘనంగా నివాళులు..

నూజివీడు,నవంబర్ 28 (వార్తాప్రభ) : నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకుల, కార్యకర్తలు మహిళలు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పి, నాగరాజు గారు మాట్లాడుతూ జ్యోతి రావు ఫూలే గొప్ప ఆదర్శవంతుడని గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు ఆనాటి కాలంలో దేశాన్ని పట్టి పీడిస్తున్న అంటరాని తనాన్ని రూపు మాపిన గొప్ప నాయకుడని కొనియాడారు అంటరాని తనం వెట్టి సాకిరీ విధానం వితంతు వివాహము, మహిళలపై వివక్షత పురుషుల ఆధిక్యత పై అనేక ఉద్యమాలు చేసి అనేక సంఘ సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడని అన్నారు అలాంటి మహానుబావుణ్ణి అందరం గుర్తుచేసుకొని నివాళులు అర్పించడం మన కర్తవ్యం అన్నారు ఆయన దేశానికి చేసిన సేవలను మనం ఎన్నడూ మరువకూడదన్నారు ఆయన చూపిన బాటలో నడవాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన దేశానికి చేసిన సేవ సంఘ సంస్కరణలు ఎన్నడూ మరువకూడదని ఆయన చూపిన ఆదర్శాల్లో నడవాలని గుర్తుచేశారు పూలే దేశంలోనే మొట్ట మొదటిగా తన భార్య సావిత్రి భాయ్ పూలేను చదివించి మొదటి ఉపాధ్యాయురాలుగా దేశానికి అందించిన ఘనత పూలేకే దక్కుతుందని అన్నారు అంతేకాక తమ బార్య సావిత్రి భాయ్ పేరున ఒక పాఠశాల నిర్మించి మహిళలకు విద్యనందించిన ఘనత ఆదర్శ దంపతులకే దక్కుతుందన్నారు. అలాంటి మహానుభావునికి నివాళులు అర్పించడం మనందరి కర్తవ్యం అన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన..

కాకినాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) : జిల్లాలో విద్యార్థిని, విద్యార్థులలో మరియు ప్రజలలో సైబర్ నేరాల గురించి చైతన్యం తీసుకురావ డానికి, కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు ఆధ్వర్యంలో పటవల పైడా కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో, కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ, కోరంగి ఎస్ఐ,సిబ్బంది పాల్గొన్నారు. 1) డిజిటల్ అరెస్ట్, 2) స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, 3) ఎంప్లాయిమెంట్ ఫ్రాడ్, 4) KYC ఫ్రాడ్స్. వివిధ సైబర్ నేరాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీడియోలు మరియు పోస్టర్లు చూపించారు.ఇవి వాట్సాప్ గ్రూపులు మరియు ఇతర ప్లాట్ఫారమ్ల ద్వారా సోషల్ మీడియాలో ప్రసారం చేయబడతాయని తెలియజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం

నూజివీడు,నవంబర్ 28 (వార్తాప్రభ) : ఆర్జీయూకేటీ, (టిహన్) ఐఐటి-హైదరాబాద్తో కలిసి " ఐ ఓ టి మరియు రోబోటిక్స్ ఫర్ అటానమస్ నావిగేషన్ సిస్టమ్స్"పై స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ను నిర్వహించ బోతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. విజయ కుమార్, ప్రొఫెసర్ ఎస్. అమరేంద్ర కుమార్ ఈరోజు ఆవిష్కరించారు. కార్యక్రమం రెండు దశల్లో షెడ్యూల్ చేయబడింది.

మొదటి షెడ్యూల్: ఒక వారం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (FDP) ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్లో 10 డిసెంబర్ 2024 నుండి 14 డిసెంబర్ 2024 వరకు నిర్వహించబడుతుంది. ఇందులో దాదాపు 50 మంది అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం ఉంటుంది.

రెండవ షెడ్యూల్: 400 మంది విద్యార్థుల కోసం విద్యార్థి అభివృద్ధి కార్యక్రమం ఆర్జీయూకేటీ నాలుగు క్యాంపస్లలో నిర్వహించబడుతుంది. కార్యక్రమంలో పాల్గొనాలనుకునే ఇతర కళాశాలల అధ్యాపకులు రిజిస్ట్రేషన్ వివరాల కోసం (జి. సోమనాథ్, 9949860571) సంప్రదించవచ్చు. SC- కేటగిరీ అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించబడింది, ఇతర కేటగిరీలకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 1000 + GST. IoT మరియు స్వయంప్రతిపత్త నావిగేషన్ సిస్టమ్ల యొక్క వివిధ అప్లికేషన్ లపై అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం. ఇవి భవిష్యత్తులో ఉద్యోగ కల్పనకు కీలకమైన రంగాలుగా భావిస్తున్నారు. ఈ FDP కోసం పరిశ్రమ శిక్షణ భాగస్వామి "సెన్స్ సెమికండక్టర్ మరియు IT సొల్యూషన్ Pvt. లిమిటెడ్" మంగళగిరి. కార్యక్రమం కోసం మొత్తం బడ్జెట్ రూ. 2,70,000, ఇందులో రూ.1,70,000 (టిహన్) ఐఐటి హైదరాబాద్ స్పాన్సర్ చేస్తుంది మిగిలిన రూ. 1,00,00 ఆర్జీయూకేటీ ద్వారా స్పాన్సర్ చేయబడింది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు ప్రో.ఎస్. అమరేంద్ర కుమార్, డైరెక్టర్, ఆర్జీయూకేటీ నూజివీడు, ఇసిఇ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. రియాజ్ హుస్సేన్ మరియు ఇసిఇ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్యామ్. కోకో-ఆర్డినర్, పి.వినోద్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇసిఇ విభాగం. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. బి. లక్ష్మణరావు, సెంట్రల్ డీన్ డి.శ్రావణి, డీన్ అకడమిక్స్ రత్నాకర్. కె. శివలాల్, హెచ్ ఓ డి - ఇసిఇ మరియు డాక్టర్. డి.వి. నాగార్జున దేవి. ఫైనాన్స్ ఆఫీసర్ పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు ఫూలే వర్ధంతి

కృత్తివెన్ను,నవంబర్ 28 (వార్తాప్రభ) : భారతీయ సామాజిక సంస్కర్త జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి హెచ్ ఎం యేసు పాదం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ లు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు గొప్ప సామాజిక ఉద్యమ కారుడు అని అన్నారు.ఫూలే అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహి కృషి చేసిన మహా మనిషి అని అన్నారు.ఫూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గ దర్శకులని తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నం చేశారు అని వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించారు.విద్యా యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో యేసు బాబు, జె రాజ్య లక్ష్మి, మురళీ కృష్ణ, జి రాజ్య లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి గోవులకు వరిగడ్డి వితరణ..

పెనుగంచిప్రోలు,నవంబర్ 28 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు గ్రామంలో కొలవదీరి ఉన్న శ్రీ గోపయ్య సమిత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం గోవులకు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన చుంచు బెనర్జీ 10వేల రూపాయల వ్యయంతో 100 వరిగడ్డి కట్టలను గురువారం అమ్మవారి గోవులకు దానంగా సమర్పించారు, చుంచు బెనర్జీ కి ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి,భూపతి రాజు సత్యనాగకిశోర్ కుమార్ చైర్మన్. జంగాల. శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు.

నాణ్యమైన బంగారు అభరణాలకు వేగ ప్రత్యేకం

కాకినాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) : ప్రజలకు నాణ్యమైన బంగారు, వజ్ర అభరణాలను అందిస్తూ వేగ విశ్వాసం పొందిందని ఆ సంస్థ యాజమాన్యం వనమా నవీన్, వనమా సుధాకర్ వివరించారు. డిసెంబర్ ఐదవ తేదీన కాకినాడ బాలాజీ చెరువు సెంటర్లో వేగ జ్యూయలర్ షోరూమ్ను ప్రారంభిస్తున్నట్లు వారు చెప్పారు. సినీ నటుడు నందమూరి బాలకృష్ణ, నటి సంయుక్త మీనన్ ఈ వేగ షోరూం ప్రారంభిస్తారని నవీన్, సుధాకర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు గురువారం కాకినాడలోని ఒక ప్రైవేట్ హోటల్లో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షోరూం ప్రారంభం సందర్భంగా కాకినాడ ప్రజలకు ప్రత్యేక రాయితీ ఆఫర్లను బంగారు ఆభరణాలు అందించి సంతోషపరిచాలనే ఉద్దేశంతో ప్రతీ ఆభరణం పైన తగ్గింపు ధరలను ఇస్తున్నట్లు చెప్పారు. తమ వేగ సంస్థ కొత్త ప్రకటన (యాడ్ ఫిల్మ్) విడుదల చేశారు. రానున్న క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలతో పాటు వివాహ వేడుకలకు తమ వేగ లో బంగారు అభరణాలను కొనుగోలు చేయాలని నవీన్, సుధాకర్ కోరారు. కాకినాడలో 4వ షోరూం ప్రారంభం సందర్భంగా తరుగును 4.99 శాతం నుండి 11.99 వరకు తగ్గింపు ఉంటుందన్నారు. 35 ఏళ్ల నుంచి ఈ రంగంలో ఉన్నట్లు చెప్పారు. తెలుగువారు అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార రంగాలలో రాణించాలని నటుడు బాలకృష్ణ చెప్పడంతో ప్రచారకర్తగా వేగ కు ఎంపిక చేసుకున్నట్లు చెప్పారు. తర్వాత హైదరాబాద్ చందా నగర్లో ప్రారంభిస్తామని నవీన్, సుధాకర్ చెప్పారు.

గన్నవరం నియోజకవర్గంలో జలవనరులరంగ అభివద్ధికి "యార్లగడ్డ"విశేష కృషి

హనుమాన్ జంక్షన్,నవంబర్ 28 (వార్తాప్రభ) : గన్నవరం నియోజకవర్గంలో జలవనరులరంగ అభివృద్ధికి శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు చేస్తున్న కృషి అభినందనీయమని సీనియర్ టి.డి.పి నాయకులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రంగన్నగూడెంలోని పోలవరం కుడికాలువ 129వ కి.మీ. దగ్గర రంగన్నగూడెం ఊరచెరువుకు త్రాగునీరు అందించటానికి శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్వంత నిధులతో ఏర్పాటు చేసిన మోటార్లను గ్రామ ప్రముఖులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, గ్రామ టి.డి.పి కమిటీ అధ్యక్షులు మె-ువ్వా వేణుగోపాల్ చేతులమీదుగా పూజా కార్యక్రమం నిర్వహించి మోటర్లను ప్రారంభించి వీటినుంచి ఊర చెరువుకు వెళ్ళే గోదావరి జలాలకు జలహారతి సమర్పించారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నారాయణ స్కూల్ విద్యార్థులు చేయూత

మైలవరం,నవంబర్ 28 (వార్తాప్రభ) : అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నారాయణ స్కూల్లో ఎ.జి.యమ్ హరిష్ బసవరాజు ఆధ్వర్యంలో గురువారం "థ్యాంక్స్ గివింగ్ డే "ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రత్నకుమారి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే మానవతా విలువలను నేర్పించేలా ప్రోత్సహించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ప్రాముఖ్యం అని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో భాగంగా స్కూల్ విద్యార్థులు ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసమై బహుమతులు,బట్టలు,వండ్లు,బిస్కెట్లు, బొమ్మలు,పుస్తకాలు సేకరించి మైలవరం లోని భవిత సెంటర్ లో ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలను కలిసి వాటన్నింటినీ అందజేసి వారి ముఖాల్లో చిరునవ్వుని చూసి ఆనందించారు. భవిత సెంటర్లోని అవసరాలు గల పిల్లలందరూ థాంక్యూ నారాయణ అంటూ పిల్లలు కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఏవొ దివ్య , ఈ-కిడ్స్ వైస్ పిన్సిపాల్ అదిలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేదవ్యాస్ ను కలసి ఆశీస్సులు కోరిన మట్టా ప్రసాద్

పెడన,నవంబర్ 28 (వార్తాప్రభ) : మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(ముడా) చైర్మన్ గా బిజెపి నాయకుడు మట్టా ప్రసాద్ గురువారం నాడు మచిలీపట్నంలో ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం మర్యాద పూర్వకంగా మాజీ శాసన సభ్యులు ముడా మాజీ చైర్మన్ బూరగడ్డ వేదవ్యాస్ ను విజయవాడలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు సన్మానించుకున్నారు.తన రాజకీయ ప్రస్థానంలో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆశీస్సులు కోసం వేదవ్యాస్ గారిని కలిసినట్లు మట్ట ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రసాదును వేదవ్యాస్ అభినందించారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ,నవంబర్ 28 (వార్తాప్రభ) : భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా కాకాని నగర్ కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమ సమాజ స్థాపనకు, బడుగ, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియా గుడ్డు నాయకులు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూడు సంవత్సరాల బాలుడు పై కుక్కలుదాడి..

పెనుగంచిప్రోలు,నవంబర్ 28 (వార్తాప్రభ) : మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లోని తుఫాన్ కాలనీ కి చెందిన మూడు సంవత్సరాల బాలుడు జుజ్జూరు ఆర్య భూషణ్ ఇంట్లో నుంచి రోడ్డుపై ఆడుకుంటుండగా కుక్క వచ్చి కరిచింది వెంటనే తల్లిదండ్రులు స్థానిక పిహెచ్సి తీసుకొచ్చారు స్వల్ప గాయాలు కావడంతో ఊపిరి పీల్చుకున్నారు.గత నెలల్లో రెండు సంవత్సరాలు బాబు ఇదే ఏరియా లో కుక్క ల దా డిలో మృతి చెందిన సంఘ టన ఇంకా కలవర పెడ్డ తుంటే గురువారం ఈ సంఘటన జరగటం తో తల్లి దండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

రైతు సేవ కేంద్రాన్ని పరిశీలించిన మండల ఏవో

పెడన,నవంబర్ 28 (వార్తాప్రభ) : పెడన మండలం లోని చేవేంద్ర, గురివింద గుంట గ్రామలలో రైతు సేవ కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెడన మండల వ్యవసాయ శాఖ అధికారిని నూరున్నిసా గురువారం నాడు పరిశీలించారు. ప్రభుత్వం సాధారణ రకము (కామన్) క్వింటాల్ కు 2300 75 కేజీ లకు 1725 రూపాయలు మరియు గ్రేడ్ ఎ రకము క్వింటాల్ కు 2320 రూపాయలు 75 కేజీ లకు 1740 రూపాయలు కనీసం మద్దతు ధర ప్రభుత్వం చెలిస్తుందని రైతులు రైతు సేవ కేంద్రలలో షెడ్యూలింగ్ చేయించుకొని జీపీఎస్ ఉన్న వాహనం ద్వారా ట్రక్ షీట్ తో ధాన్యం ను మిల్లర్ లకు తరలించిన రైతుల ఖాతాలో 48 గంటలలో ప్రభుత్వం నగదు జామచేస్తారని ఏ ఓ తెలిపారు. రైతులు విధిగా పౌర సరఫరాల శాఖ అధికారుల సూచనలు పాటించాలన్నారు.ధాన్యం విక్రయాలలో దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.రైతులు ధాన్యం తరలింపు విషయంలో ఏమైనా అనుమానాలు/సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబరు 1967 జిల్లా కంట్రోల్ నెంబర్ 8247693551 ను వినియోగించుకోవాలని తెలియ చేసారు.

పార్టీ కోసం పని చేస్తే విజయం తథ్యం!!

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయ డంకా మోగిద్దాం
- ప్రధాని మోడీ పాలనను ప్రజలందరికీ తెలిసేలా చేద్దాం
- రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)పార్టీ కోసం పని చేస్తే విజయం తథ్యం అని తెలిపారు రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు గురువారం ఎన్టిపిసిలోని ఒక ప్రైవేటు హోటల్లో బిజెపి సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, సంధ్యారాణి ప్రముఖులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంధ్యారాణి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..... స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయ డంకా మోగిద్దాం అని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ పాలన ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కలిసికట్టుగా పనిచేస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం సులభం అవుతుందని తెలిపారు. సమావేశంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సుంకిశాల శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం

కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్

వలిగొండ:నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి సాధన దంపతులు నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వేద పండితులచే మంగళ వాయిద్యాలు మధ్య స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.కళ్యాణానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణి తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి,ఆలయ చైర్మన్ పైళ్ల ఉపేందర్ రెడ్డి,ఆలయ ఇన్చార్జి అనిల్ రెడ్డి,కమిటీ సభ్యులు పైళ్ల సంధ్యారాణి, బుచ్చిరెడ్డి,చెరుకు శివయ్య,మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ ఈతాప రాములు,మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహా,పోలేపల్లి వీరస్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే "ప్రజా" నేత ఆరికెపూడి గాంధీ

-జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్ పల్లి,నవంబర్ 28(వార్తాప్రభ):ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నేత శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అని రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి పేర్కొన్నారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ గురువారం తన కార్యాలయంలో షాదీ ముబారక్ ,కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకెప్పుడు గాంధీ మాట్లాడుతూ గత రెండు రోజుల్లో సుమారు 160 మందికి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కల్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ వివిధ కాలనీలలో సిసి రోడ్లు బిటి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ శేర్లింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్న నాయకుడనే కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి, ఎండి ఇబ్రహీం,కాశీనాథ్ యాదవ్, శాస్త్రి,కుమారు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములను ఘనంగా సత్కరించిన శివరాజ్ గౌడ్...

కూకట్ పల్లి,నవంబర్ 28(వార్తాప్రభ):ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ కాలనీ కి చెందిన శివరాజ్ గౌడ్ నివాసంలో అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 41 రోజులు కట్టిన దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వాములను శివరాజ్ గౌడ్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్,ప్రదీప్ రెడ్డి, రామరాజు,దయాసాగర్,పరమేష్, గోపాల్ రావు, నవీన్ రావు, ఎం రాములు సాగర్, ఆస్కానీ కొండయ్య సాగర్, నరేష్ రెడ్డి, కేబుల్ జగన్,భరత్ గౌడ్,రవి, పృథ్వి,శివ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాన్ని జిన్నింగ్ మిల్ ను తనిఖీ చేసిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి) సుజాతనగర్ వేపలగడ్డలోని వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయ ప్రాంగణం, వంటగదులు, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. కలిగే ఇతర ఇబ్బందులను గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాత్కాలిక భవనంలో గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేశామని పక్కా గృహం చేపట్టాలని కలెక్టర్ కు తెలుపగా వారం రోజుల్లో గురుకుల విద్యాలయానికి బిల్డింగ్ తోపాటు కావలసిన ఇతర సదుపాయాల ప్రతిపాదనలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం సుజాతనగర్ లోని జిన్నింగ్ మిల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పత్తిలో తేమశాతం,రేటు వంటి కొనుగోలు విధానాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అధికారులు సమకూరుస్తున్న వసతులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ బ్యూలారాణి, ఏవో నర్మద, రైతులు పాల్గొన్నారు...

ఆదర్శప్రాయుడు పూలే

- మహాత్మా పూలే ఆలోచనా విధానంలో యువత నడవాలి
- బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)కొత్తగూడెం ఆదర్శప్రాయుడు పూలే అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.గురువారం బీఎస్పీ జిల్లా కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యెర్రా కామేష్ హాజరై మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిభాపూలే మహారాష్ట్రలోని పూణేలో 11 ఏప్రిల్ 1827న మాలి కులంలో జన్మించిన సంఘసంస్కర్త అని అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోద్ధరణకు కృషి చేశారని దిగువ కులాల ప్రజలు సమాన హక్కులు పొందుటకు సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి పనిచేసే ఈసంఘంలో అన్ని మతాల,అన్ని కులాల ప్రజలను చేర్చారని,విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి,పూలే భార్య అయిన సావిత్రిభాయి పూలేకు విద్యను బోధించి ఇద్దరు కలిసి మహిళలకు,తక్కువ కులాల ప్రజలకు విద్యను అందించారని అన్నారు. 1853లో వితంతు మహిళలు,అనాథ శిశువుల కోసం సేవాసదనం స్థాపించారాన్నారు.సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించి దేశంలో బాలికల కోసం 1848లో పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి గురువని అన్నారు.థామస్ రచించిన మానవహక్కులు పుస్తకం ఆయనను ఎంతో ప్రభావితం చేసిందని,మూఢనమ్మకాలు,లింగ వివక్ష,సతీసహగమనం వంటి ఎన్నోదురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని,1869లో "పౌరోహిత్యం యొక్క బండారం",1873లో "గులాం గిరి" వంటి గ్రంథాలు రచించారని,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించారని నేటి యువత పూలే రచనలు చదవి వారి ఆలోచనా విధానంలో నడవాలని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు వీరు నాయక్,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జెట్టి ఆనందరావు,బంటు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

"గాంధీభవన్"లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం!!

- ఏడాది "ప్రజాపాలన"ను విస్తృతంగా ప్రచారం చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ చేపట్టిన సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలు
- గడీల పాలన బద్దలు కొట్టిన హస్తానికే జై కొట్టేలా ఎన్నికల్లో పని చేద్దాం
- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)గడీల పాలన బద్దలు కొట్టిన హస్తానికే జై కొట్టేలా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పని చేద్దాం అని అన్నారు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు గురువారం హైదరాబాద్ గాంధీ భవన్లో తెలంగాణ ప్రదేశ్ ఇన్చార్జ్ దీపక్ మున్షి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో రామగుండం ప్రతినిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తన ఎన్నికల వ్యూహపు అంశాలను వివరించారు. ఏడాది "ప్రజాపాలన"ను విస్తృతంగా ప్రచారం చేయాలి అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ చేపట్టిన సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా వినియోగించుకోవాలని సూచించారు. ఏడాది పూర్తికాకముందే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలును క్షుప్తంగా వివరించాలన్నారు. సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్షణాల్లో అరచేతిలోనే సమాచార సేవలు!!

- నేటి ప్రపంచంలో లైబ్రరీల ప్రాముఖ్యత అసాధారణం
- ఆటోమేటెడ్ లైబ్రరీ మేనేజ్మెంట్ సిస్టం విద్యార్థులకు వరం
- గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)క్షణాల్లో అరచేతిలోనే సమాచార సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా. ఈ మేరకు గురువారం కళాశాలలో ఆటోమేటెడ్ లైబ్రరీ మేనేజ్మెంట్ సిస్టంలో భాగంగా బార్ కోడింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... నేటి ప్రపంచంలో లైబ్రరీల ప్రాముఖ్యత అసాధారణం అని అన్నారు. ఆటోమేటెడ్ లైబ్రరీ మేనేజ్మెంట్ సిస్టం విద్యార్థులకు వరం అని తెలిపారు. లోకల్ హౌస్ ద్వారా లైబ్రరీలో ఉన్న ప్రింట్ అండ్ ఈ రిసోర్సెస్ గురించి మొబైల్, టాబ్లెట్, డెస్క్ టాప్, లాప్ టాప్ ద్వారా సమాచారం తక్షణం పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ శంకరయ్య, వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, లెక్చరర్లు సవిత, డాక్టర్ శారద, తిరుపతి, నరేష్, సురేష్, ఆంజనేయులు, శ్రీదేవి, రామకృష్ణ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

మూసి ప్రక్షాళనే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం -ఎమ్మెల్యే

వలిగొండ:నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)మండల పరిధిలోని సంగెం గ్రామంలోని మూసి బ్రిడ్జి వద్ద కొలువైన శ్రీ భీమ లింగేశ్వర స్వామిని గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మూసి ప్రక్షాళనలో భాగంగానే భీమా లింగేశ్వర స్వామి ని దర్శించుకున్నామని అంతేకాకుండా మూసి ప్రక్షాళన పునర్జీవం త్వరగా పూర్తి కావాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందని తెలియజేశారు మూసి ప్రక్షాళన మూసి పునర్జీవం ధ్యేయంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మన ప్రాంతాన్ని సందర్శించి ఆరు కిలోమీటర్ల పాదయాత్ర చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు అంతేకాకుండా భీమలింగేశ్వర స్వామి ఆశీస్సులతో త్వరలోనే మూసి ప్రక్షాళన ప్రారంభిస్తామని స్వామివారి కృప ఉండి ఇక్కడి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య,మార్కెట్ చైర్మన్ బీమా నాయక్,నాయకులు గరిసె రవి,బత్తిని సహదేవ్,బద్దం సంజీవరెడ్డి,బాతరాజు బాల నరసింహ,గుర్రం లక్ష్మారెడ్డి,తుమ్మల యుగంధర్ రెడ్డి,కాసుల వెంకన్న,బోళ్ల శ్రీనివాస్,చిట్టెడి జనార్దన్ రెడ్డి,గూడూరు శివశాంత్ రెడ్డి,మాదా శంకర్,వలిగొండ తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన పోలీసులు

- 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోకూడదు
- పోలీస్ వారి హెచ్చరిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి) సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యాపారస్తులు నిబంధనలను పాటించాలి అధిక్రమిస్తే చర్యలు తప్పవు ఎస్సై రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వ్యాపారస్తులకు నోటీసులు ఇచ్చిన పోలీసులు18 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలను మీ షాపు నందు పనిలో పెట్టుకోకూడదని షాపు ముందు డ్రైనేజీకి వెలుపల మీయొక్క సామాన్లు ఉంచరాదని షాప్ ముందు ఎటువంటి న్యూ సెన్స్ జరిగిన డయల్ 100కు తెలియజేయాలి అని పోలీస్ స్టేషన్ కు తెలుపు వచ్చు అని అన్నారు షాపు యందు ఎటువంటి ప్రభుత్వ నిషేధ వస్తువులు గాని సరుకులు గాని అమ్మ వద్దని అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని తెలిపారుప్రతి షాప్ ముందు తప్పనిసరి సీసీ కెమెరాలు పెట్టాలని షాపుకు సంబంధించిన నేమ్ బోర్డును రోడ్డు మీద ఉండకూడదని షాపులకు వచ్చు వాహనములు రోడ్డుమీద నిలపరాదు అలా నిలిపిన షాపు ఓనర్ పైన చర్య తీసుకుంటామని షాపుకు వచ్చు వస్తువులను లోడింగ్ మరియు అన్లోడింగ్ వేకువ జామున దిగుమత చేసుకోవాలని షాప్ నందు పనిచేయు కొత్త వ్యక్తుల యొక్క వివరములు మాకు తెలియజేయాలని అన్నారు నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమే చర్యలు ఉంటాయని తెలిపారు

రజబ్ అలీ భవన్లో పోటు ప్రసాద్ సంతాప సభ

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి) సుజాతనగర్ రజబ్ అలీ భవన్లోపోటు ప్రసాద్ సంతాప సభ ఘనంగా నిర్వహించిన సుజాతనగర్ మండల సమితి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీకి ఖమ్మం జిల్లా నాయకత్వానికి వారి మరణం తీరున తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు, సంయుక్త కార్యదర్శి కొమారి హనుమంతరావు , జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు , భూక్య శ్రీను , బొడ్డు కేశవరావు , లావుడ్యా గోపి , కొమరి కృష్ణ, దండు నాగేశ్వరావు , భూక్య రాజేష్ , భూక్య రవి ,గడ్డం రాజేందర్ , జంపాల హనుమంతరావు , మండే నాగేశ్వరరావు , వీర్ల మల్లేష్ , వీర్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాపోలు సుదర్శన్

వలిగొండనవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి):మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న రాపోలు సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వలిగొండ ప్రెస్ క్లబ్ సభ్యులు రాపోలు సుదర్శన్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జర్నలిస్టులంతా నిబద్ధత పాటించాలని అవినీతి వార్తలను రాసే ప్రతి జర్నలిస్టుకు ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని పత్రికా రంగాన్ని కాపాడుకోవాలంటే నికార్సైన అయిన వార్తలు తప్పనిసరి అని అన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న వలిగొండ ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు.

'దీక్షా దివస్'ను విజయవంతం చేయాలి - మాగంటి గోపీనాథ్

జూబ్లీహిల్స్ నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి):దీక్షా దివస్ ను విజయవంతం చేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నవోదయ కాలనీలో సమావేశం ఏర్పాటు చేసినారు. గురువారం జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో నవోదయ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఈ నెల 29 వ తేదీన నిర్వహించే దీక్షా దివస్ విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు.

ఎడిటోరియల్

జగన్ మీద బాలినేనికి ఎందుకు అంత కోపం ?

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి వాసు అని పేరు. ఈ సంగతి జిల్లాలో ఉన్న పార్టీలో అందరికీ తెలుసు. జిల్లావ్యాప్తంగా వాసు అన్నా అని అందరూ పిలుస్తారు. వాసు బ్యాక్ గ్రౌండ్ గురించి చాలా మందికి తెలియదు. ఆయన తండ్రి బాలినేని వెంకటేశ్వరర రెడ్డి సొసైటీ బ్యాంక్ లో జాబ్ చేసేవారు. ఆయన ఎక్కువగా పశ్చిమ ప్రాంతంలో పనిచేసేవారు. ఇక బాలినేనిది సొంత నియోజకవర్గం కొండెపి అని అనుకున్నా వారి కుటుంబం మొత్తం చిన్నప్పటి నుంచి ఒంగోలులోనే ఉంటూ వచ్చింది.అలా సొంత ఊరు కొండెపితో పెద్దగా బాలినేని ఫ్యామిలీకి టచ్ లేదు అనే అంటున్నారు. ఇక బాలినేని ఒంగోలులో యూత్ లీడర్ గా కెరీర్ ప్రారంభించి అలా ఎదుగుతూ వచ్చారు. ఒంగోలులో రెడ్డి సామాజికవర్గం పెద్దగా లేకున్నా ఆయన తన మంచితనంతో ఎదిగారు. ఆయనకు ఎమ్మెల్యే కావాలని బలంగా మనసులో మొదటి నుంచి ఉండేది.జగన్ కి బాబాయ్ వైఎస్సార్ కి తోడల్లుడు అయిన వైవీ సుబ్బారెడ్డిది కూడా ఉమ్మడి ప్రకాశం జిల్లావే కావడం విశేషం. వైవీ సుబ్బారెడ్డికి ఒక్కరే చెల్లెలు. అలా తన చెల్లెలుని బాలినేనికి ఇచ్చి పెళ్ళి చేశారు. అలా చూస్తే కనుక ఇండైరెక్ట్ గా వైఎస్సార్ కి బాలినేని బంధువు అయ్యారు.ఇక 1999లో ఒంగోలు అసెంబ్లీకి పగడాల రామయ్యకు సీటు ఖరారు అయితే అపుడు ఫ్యామిలీ ప్రెషర్ తో వైఎస్సార్ దగ్గర నుంచి బాలినేని అలా సీటు తెచ్చుకున్నారు అని చెప్పుకుంటారు. ఇక ఎలాగూ రెడ్డి సామాజిక వర్గం లేదు కాబట్టి బాలినేనికి సీటు ఇచ్చినా గెలవరు అని అనుకున్నారు.అయితే అపుడు ఒంగోలులో కమ్మ సామాజికవర్గానికి టికెట్ ఇవ్వకుండా అప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఈదర హరిబాబుకు టికెట్ కి నో చెప్పి వారికి టీడీపీ టికెట్ ఇచ్చారు. ఎందుకంటే కరణం బలరాం కి ఈదర హరిబాబుకు రాజకీయంగా పడదు. దాంతో ఈ విధంగా అక్కడ టీడీపీ టికెట్ వేరే వారికి ఇచ్చేశారు.ఇక చంద్రబాబు కరణం బలరాం మాటకు విలువ ఇచ్చారు. అలా సిట్టింగ్ ఎమ్మెల్యే ఈదర హరిబాబుకు టికెట్ ఇవ్వకుండా వేరే వారికి ఇవ్వడంతో ఈదర హరిబాబు ఇండిపెండెంట్ గా పోటీ చేశారుదాంతో ఒంగోలులో త్రిముఖ పోటీ ఏర్పడింది. అలా బాలినేని మొదటిసారి ఈ ట్రయాంగిల్ పోరులో కేవలం 6,222 ఓట్ల తేడాతో గెలిచారు.అలా మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని వైఎస్సార్ కి బాగా దగ్గర అయ్యారు. ఆ సమయంలో వైవీ సుబ్బారెడ్డి రాజకీయాలలో డైరెక్ట్ గా ఏమీ లేరు. దాంతో ఆ విధంగా బాలినేని ఎదుగుదల వల్ల ఆయనకు ఇబ్బంది లేకుండా పోయింది.ఇక 2004లో వైఎస్సార్ ప్రభంజనంతో మరోసారి బాలినేని ఒంగోలు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఒంగోలులో టీడీపీ బలంగా ఉంది, పైగా సామాజికవర్గం పరంగా బలంగా ఉంది. అయినా కూడా బాలినేని తన రాజకీయ వ్యూహంతో కమ్మ కాపు వర్గాలను మంచి చేసుకుని గెలుస్తూ వచ్చారు.సహజంగానే జిల్లాలో అంతా బాలినేని పెత్తనమే సాగేది. వైఎస్సార్ కూడా వైవీ సుబ్బారెడ్డికి ప్రాధాన్యత ఇవ్వకుండా బాలినేనికే ఎక్కువ విలువ ఇచ్చారు. ఎందుకంటే కమ్మ సీట్లో వరసగా బాలినేని విజయం సాధిస్తూ వస్తున్నారు అన్న కారణంతో అంటారు. ఇక కాంగ్రెస్ ఏలుబడిలో జిల్లాలో ఉన్న వారు అంతా బాలినేని దగ్గరకే వెళ్లేవారు.ఇక బాలినేని 2009లో మరోసారి గెలిచారు. దాంతో వైఎస్సార్ తన మంత్రివర్గంలో బాలినేనికి స్థానం ఇచ్చారు. అయితే వైఎస్సార్ మరణానంతరం వైఎస్సార్ ఫ్యామిలీకి విధేయత చూపించాలని తనకు దక్కిన మంత్రి పదవిని సైతం బాలినేని వదులుకుని జగన్ వైపు వచ్చారు.అలా మొదట కాంగ్రెస్ నుంచి మంత్రి పదవికి రాజీనామా చేసి బయటకు వచ్చిన బాలినేని జగన్ జైలుకు వెళ్ళాక ఆయన ఆదేశాలతో తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసి 2012లో వచ్చిన ఉప ఎన్నికల్లో నాలుగో సారి గెలిచారుఇక పులివెందుల కడప ఉప ఎన్నికలలో జగన్ కోసం కొంత డబ్బులు బాలినేని ఖర్చు పెట్టారు. ఎందుకంటే జగన్ భారీ మెజారిటీతో గెలవాలనే అని అంటారు. ఇక బాలినేని జగన్ కి మామ వరస అవుతారు. కానీ జగన్ అయన్ని అన్నా అనే పిలుస్తారు.అయితే అసలు విషయం ఏంటి అంటే 2014లో ఒంగోలు నుంచి ఎంపీగా వైవీ సుబ్బారెడ్డి పోటీకి దిగడం. అపుడు బాలినేని మొదటిసారి జగన్ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. అలా నాటి నుంచి ఫ్యామిలీలో ఒక డిస్టర్బెన్స్ వచ్చింది అంటారు.బాలినేని మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఎంపీగా నిలబెట్టాలని అనుకున్నారు. కానీ జగన్ వైవీని తెచ్చి పెట్టారు. ఆ ఎన్నికల్లో ఎంపీగా వైవీ గెలిచారు. కానీ ఒంగోలు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన బాలినేని ఓటమి పాలు అయ్యారు. తన ఓటమికి వైవీనే కారణం అని బాలినేని భావించి అప్పటి నుంచి దూరం పాటిస్తున్నారు. అలా బాలినేని వైవీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఏర్పడింది అని అంటారు.ఇక ఎంపీగా గెలిచాక వైవీకి జిల్లాలో కొంత క్యాడర్ ఏర్పడింది. ఒంగోలులో వైవీ పెత్తనం స్టార్ట్ కావడంతో బాలినేని తన ప్రాభవం తగ్గింది అని భావిస్తూ ఉండేవారు. తన ఆవేదనను జగన్ దగ్గర ఎన్నో సార్లు బాలినేని వ్యక్తం చేసిన జగన్ అయితే ఈ ఇదరి మధ్య సర్దుబాటు చేయలేదు.అయితే 2019 ఎన్నికల్లో సిట్టింగ్ ఎంపీ వైవీని కాదని టీడీపీ నుంచి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని తెచ్చి పోటీ చేయించారు బాలినేని. దీంతో బాలినేని వైవీల మధ్య రాజకీయంగా మరింత దూరం పెరిగి జగడం తీవ్రం అయింది. ఇక 2019 ఎన్నికల తరువాత బాలినేనికి మంత్రి పదవి ఇవ్వకుండా వైవీ అడ్డుకున్నారు అని బాలినేని వాదన. అయితే జగన్ మాత్రం బాలినేనికి మంత్రి పదవి ఇచ్చారు.ఇక మంత్రిగా బాలినేని ఉండగా తన కొడుకుకు ఒంగోలులో రాజకీయ పెత్తనం పూర్తిగా అప్పగించారు.ఒంగోలులో బాలినేని వాసు, బాలినేని ప్రణీత్, బాలినేని వియ్యంకుడు ఇలా ఈ ముగ్గురి పెత్తనం ఎక్కువ అయింది అని ఒంగోలులో ప్రచారం తీవ్రంగా సాగింది.దానికి తోడు బాలినేని ప్రణీత్, ఆయన మామ కలసి ఒంగోలులో విల్లాస్ కట్టారు. అక్కడ మట్టిని విపరీతంగా తోలారు అనుమతి లేకుండా అని జగన్ కి పెద్ద ఎత్తున బాలినేని కొడుకు మీద వియ్యంకుడు మీద ఫిర్యాదులు వెళ్ళాయి. అవన్నీ కూడా వైవీ సుబ్బారెడ్డి కొడుకు సీఎం ఆఫీసులో ఉండి తమ మీద ఫిర్యాదులు చేయించేవారు అని బాలినేని వాదనగా ఉంది.ఇవన్నీ పక్కన పెడితే జిల్లాలో జగన్ మనిషి అయిన సురేష్ మంత్రి పదవిని కంటిన్యూ చేస్తూ బాలినేని పదవిని తీసేయడంతో ఆయన ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఆ కోపం తో పాటు చిత్తూరు నుంచి ఒంగోలుకు వచ్చి ఎంపీగా పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కర రెడ్డిని కాదని టీడీపీ జనసేన కూటమిలో ఎన్నికలకు ముందే చేరాలని బాలినేని మాట్లాడుకున్నారు అని ప్రచారంలో ఉంది. అయితే తిరిగి ఆయన వైసీపీ నుంచే పోటీ చేసి దారుణంగా ఓటమి పాలు అయ్యారు.ఇక బాలినేని గెలవాలి అన్న పట్టుదలతో జిలాలోనే అత్యధికంగా ఎన్నికల్లో ఖర్చు పెట్టారు అని అంటారు. ఏకంగా 120 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఆర్థికంగా బలహీనం అయ్యారని కూడా అంటారు. ఇక ఎన్నికల ఖర్చు విషయంలో జగన్ ని అడిగితే మీరే చూసుకోవాలి అని అనడంతో బాలినేని నే అవమానంగా ఫీల్ అయ్యారని చెబుతారు. ఇలా చాలా విషయాల్లో బాలినేని జగన్ దగ్గర ఇన్సల్ట్ అయ్యారని అంటారు.

మహాత్మా జ్యోతిరావు ఫూలే భారత దేశానికీ అందించిన సేవలు చిరస్మరణీయం

● మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను, ఆలోచనలను అమలుపరిచిన వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ● ఇచ్చిన మాట ప్రకారం చెప్పిన సమయంలో మేనిఫెస్టోలోని అన్ని పథకాలను అమలు చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి ● మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు

విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)నీకు 15 వేలు నీకు 18 వేలు,నీకు 40 వేలు నీకు 50 వేలిని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రతిఒక్కరిని మోసం చేసింది – వెలంపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు.వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అణగదొక్కడమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని, ఎంతో దుర్మార్గంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన వెలంపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. పవన్ కళ్యాణ్ ఎప్పుడు ప్రశ్నించడమేనా ! డిప్యూటీ సియం గా ఉండి ఇతరుల ప్రశ్నలకు కూడా అయన సమాధానం చెప్పాలి,పవన్ కళ్యాణ్ ఢిల్లీకి చక్కర్లు కొడుతూ, ఢిల్లీలో కూర్చొని ఈ ఆరు నెలలో రాష్టానికి ఏమి చేసారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి రోజు చిన్న పిల్లల మీద అత్యాచారాలు అఘాయత్యాలు జరుగుతున్నాయన్నారుమహిళా హోమ్ మంత్రి ప్రెస్ మీట్ లకే పరిమితమయ్యారు, కేవలం ప్రతిపక్షాలను తిట్టడంలోనే నిమగ్నమయ్యారు.మహిళలు ఇంటి నుంచి బయటకు వెళ్తే తిరిగి ఇంటికి వచ్చే దాక భయపడాల్సిన పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలో కనపడుతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్, చర్చ్ సెంటర్, వివేంసి ఫంక్షన్ హల్ రోడ్ నందు గల మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహం వద్ద భవానీపురం బిసి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బెవరనాగేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు ఫులే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తనదైన శైలిలో కూటమి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్, పివిసి మెంబర్ వెలంపల్లి శ్రీనివాసరావు మహాత్మా జ్యోతి రావు ఫూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి అయన భారత దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు ఫూలే ని అన్నారు, అయన ఈ దేశానికీ అందించిన సేవలు అందరు గుర్తుపెట్టుకొని అయన మార్గంలో అందరు నడవాలన్నారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను, ఆలోచనలను అమలుపరిచిన వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం చెప్పిన సమయంలో మేనిఫెస్టోలోని అన్ని పథకాలను అమలు చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డిని అన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మహిళలను, విద్యార్థులను, యువతను అన్ని రంగాల వారిని సూపర్ సిక్స్ హామీలు పేరుతొ మోసం చేసిందని విద్యార్థులకు 15 వేలు ఇస్తామని, మహిళలకు చేయూతగా 18 వేలని, నిరుద్యోగ భృతి కింద 3 వేలు ఇస్తామని ప్రతిఒక్కరిని మోసం చేసి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న ఇప్పటి వరకు ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అమ్మఒడి పథకం ప్రతి సంవత్సరం మే నెలలో అమలు పరిచి కుటుంబంలో ఒక విద్యార్థికి అమ్మఒడి ఇచ్చామని కానీ ఎన్నికల సమయంలో కూటమి పార్టీ తాము గెలిస్తే కుటుంబంలో ప్రతి ఒక్కరికి అమ్మవొడి పథకం ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు అమ్మఒడి పథకాన్ని అమలు చేయలేదన్నారు. అదేవిధంగా రైతు భరోసా పథకం కింద జగన్ మోహన్ రెడ్డి పదమూడున్నర వేల రూపాయలు రైతులకు ఇచ్చేవాళ్ళని కానీ కూటమి పార్టీ లు 20 వేలు ఇస్తామని రైతులను మోసం చేసారని కనీసం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పదమూడున్నర వేలు కూడా ఇవ్వలేదన్నారు ఏ ఒక్క సంక్షేమ పథకాలు అమలు చేయకుండా మాటలకే కూటమి ప్రభుత్వం అంకితమైందన్నారు. కేవలం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అణగదొక్కడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వంలో ఉన్న కూటమి పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రశ్నిస్తే వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అణగదొక్కాలని, భయభ్రాంతులకు గురి చేయాలనీ ఎప్పుడో పాత కేసులను బయటకు తీసుకొచ్చి ఇష్టం వచ్చినట్లు అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ఎంతో దుర్మార్గంగా ఈ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని చాల బాధాకరమని అన్నారు. ఎవరైనా అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు మంచి చేయాలి గత ప్రభుత్వం కంటే ప్రజలకు మేలు చేయాలని ప్రయత్నం చేయాలనీ అన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం మేలు చేయకపోగా ప్రశ్నించిన ప్రతి ఒక్క వ్యక్తిని అరెస్ట్ చేయడం కూటమి ప్రభుత్వానికి ఆనవాయితీగా జరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ ప్రశ్నించడానికి పార్టీ స్థాపించానన్నారు ఎప్పుడు అయన ప్రశ్నించడమేనా డిప్యూటీ సియం గా ఉండి ఇతరుల ప్రశ్నలకు సమాధానం చెప్పర అన్ని విమర్శించారు. ఢిల్లీకి చక్కర్లు కొడుతూ ఢిల్లీలో కూర్చొని ఈ ఆరు నెలలో రాష్టానికి ఏమి చేసారో చెప్పాలన్నారు. ప్రతి రోజు చిన్న పిల్లల మీద అత్యాచారాలు అఘాయత్యాలు జరుగుతున్నాయన్నారు, సుమారు వందకు పైబడి మహిళల పైన వయసుతో సంబంధంలేకుండా అత్యాచారాలు, అఘాయత్యాలు, చంపేయడం వంటివి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగాయన్నారు. ఈ రాష్ట్రానికి హోమ్ మంత్రిగా మహిళా ఉన్నారని కానీ మహిళా హోమ్ మంత్రి గారు కూడా ప్రెస్ మీట్ లకే పరిమితమయ్యారన్నారు. కేవలం ప్రతిపక్షాలను తిట్టడంలోనే నిమగ్నమయ్యారన్నారు. ఇన్ని అత్యాచారాలు జరుగుతుంటే ఏమి చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. మహిళలు ఇంటి నుంచి బయటకు వెళ్తే తిరిగి ఇంటికి వచ్చే దాక భయపడాల్సిన పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలో కనపడుతుందన్నారు. దయచేసి ఆంధ్ర రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ని సరైన పద్ధతిలో అమలు చేయాలనీ కేవలం వైయస్ ఆర్ సిపి శ్రేణులను అరెస్ట్ చేయడానికే పోలీసులు పనిచేస్తున్నారని విమర్శించారు. ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించిపోయాయన్నారు. భారత దేశంలోనే అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలో ఇంత చెడ్డ పేరు తెచ్చుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , కార్పొరేటర్లు బాపతి కోటిరెడ్డి , యర్రగొండ ఆంజనేయరెడ్డి , ఎమ్ డి ఇర్ఫాన్ , పడిగపాటి చైతన్య రెడ్డి , శిరంశెట్టి పూర్ణ , నాయకులు షేక్ హయత్ , బంక విజయ , కర్నాటి రాంబాబు , భట్టిపాటి శివ , గోలగాని శ్రీనివాసరావు , మజ్జి శ్రీనివాసరావు , కొరగంజి భాను , బత్తుల పాండు , బుధాల శ్రీను , ఉండేల శ్రీనివాస రెడ్డి , సరగడ్డ శంకర్ రెడ్డి , హబీబుల్లా , మద్దెల రామ కృష్ణ , యశోధర, మస్తాన్, కేసరి రాజశేఖర్ రెడ్డి , కరీం గారు, కేసరి సుబ్బారెడ్డి చిన్నోడు, పెద్ది సాయి , శంకబత్తుల అశోక్, టి గురుమూర్తి రెడ్డి , విశ్వనాధ రవి , కర్రి గౌరీ , గురునాయుడు , కామల్ల జోజి , దుద్దుకూరి శివ , తాడిశెట్టి చిన్న బాబు గారు బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాజీ బాబా ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే కి ఘన నివాళులు

విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 55 వ,డివిజనులో గురువారం జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది "మహాత్మా జ్యోతిరావు ఫూలే" వర్ధంతి సందర్భంగా 55 డివిజన్ వించిపేట నైజాం గేటు వైఎస్ఆర్సిపి.రాష్ట్ర మైనారిటీ సీనియర్ నాయకులు బాజీ బాబా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించినారు ఈ సందర్భంగా బాజీ బాబా మాట్లాడుతూ జ్యోతిరావు ఫూలే 134 వర్ధంతి స్మరించుకుంటూ అతను అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా ఉద్ధరణకు కృషి చేశారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కుల పొందటానికి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడారన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకాలు సూచన చేసిన మహానుభావులు అని కొని ఆడినారు. పూలే ఆశయాలకు అనుగుణంగా నడిచిన వ్యక్తి, ఎన్నో మహోత్రమైన పథకాలను అమలుపరచిన వ్యక్తి వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ని కొనియాడారు ....

ముఖ్యఅతిథిగా 55వ డివిజన్ కార్పొరేటర్ సిరంశెట్టి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పూలే గొప్ప సంఘ సంస్కరణ ఆచరించిన వ్యక్తిగా బాలికల కోసం మొదటి పాఠశాలను పూణేలో ప్రారంభించిన మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో. వైయస్సార్సీపి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ నాయకులు గొలగాని శ్రీనివాసరావు, పైడాల శ్రీనివాసరావు, బత్తుల పాండు, సల్మా సరగడశంకర్ రెడ్డి, ఆర్కే రెడ్డి ఉండేలా శ్రీనివాస్ రెడ్డి భవాని పల్లె బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

● వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని.. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన నిరంతరం పోరాటం చేశారని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. పూలే వర్ధంతిని పురస్కరించుకుని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఆ మహనీయుని విగ్రహానికి మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతుశ్రీశైలజారెడ్డితో కలిసి పూలమాలలు వేసి గురువారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి మహాత్మ పూలే అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పాటుబడిన దీనజన బాంధవుడు జ్యోతిరావు పూలే అని కీర్తించారు. 19వ శతాబ్దపు గొప్ప సంఘసంస్కర్తలలో అగ్రగణ్యులని.. సామాజిక సమానత్వం కోసం యుద్ధం చేసిన వైతాళికుడని కొనియాడారు. కులవివక్షని ప్రత్యక్షంగా అనుభవించిన ఆయన దానిని రూపుమాపేందుకు తుది శ్వాస వరకు కృషి చేశారన్నారు. బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపారన్నారు. ఆయన రచనలు, ఉపన్యాసాలు ప్రత్యక్ష అనుభవాలతో నిండి ఉండేవని చెప్పుకొచ్చారు. దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని మల్లాది విష్ణు పేర్కొన్నారు. స్త్రీలకు విద్యను అందించడం కోసం తన భార్య సావిత్రీబాయికి చదువు చెప్పి ఉపాధ్యాయురాలిగా మలిచిన మేధావి అని కొనియాడారు. కనుకనే పూలేను భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన గురువుగా ప్రకటించుకున్నారన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు పరిచిన సంక్షేమ పథకాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడ్డాయన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పసుపులేటి యేసు, కురిటి శివ, పేరం త్రివేణి రెడ్డి, శ్యామ్, ఆర్. ఎస్. నాయుడు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆకుల శ్రీనివాస్ ను పరామర్శించిన కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం

విజయవాడ పశ్చిమ, నవంబర్ 28: (వార్తా ప్రభ ప్రతినిధి) పుత్రవియోగంతో బాధ పడుతున్న ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ను కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పరామర్శించారు. గురువారం భవానిపురంలోని ఆకుల శ్రీనివాస్ స్వగృహానికి విచ్చేసిన ముద్రగడ అక్కడ ఆకుల కుమారుడు స్వర్గీయ డాక్టర్ రాజకుమార్ చిత్రపటం పద్ద నివాళులు అర్పించారు. ఆకుల శ్రీనివాస్ కుమార్ , ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. ఇంకా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు ఆకుల శ్రీనివాస్ ఇంటికి విచ్చేసి ఆయనకు తమ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

పాడేరులో విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

చేజర్ల నవంబరు 28 (వార్తాప్రభ) ఇటీవల చేజర్ల మండలం పాడేరు వద్ద విద్యుత్ ప్రమాదంలో వ్యక్తి చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే దీనికి సంబంధించి విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి విద్యుత్ శాఖ సిబ్బంది పాడేరు గ్రామంలో ఈరోజు అవగాహన కార్యక్రమం లో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల ను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు తెలియజేసి స్టిక్కర్లను అంటించారు. అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో విజిలెన్స్ ఎస్సై పి.వి సుబ్బారావు మరియు పుల్లారెడ్డి వారి సిబ్బంది చేజర్ల సబ్స్టేషన్ ఏఈ లైన్మెన్ పాల్గొన్నారు.

గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

● రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఆండ్రాజు శ్రీనివాసరావు.

కలిదిండి నవంబర్ 28 (వార్తా ప్రభ) గ్రామాలలోని మౌలిక సదుపాయాలు కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు తెలిపారు.కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం,మట్టగుంట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించి,శ్రీనివాసరావు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని తెలిపారు. గ్రామాలలోని రోడ్లన్నీ విడతల వారీగా ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామని తిలిపారు. అలాగే రోడ్ల నిర్మాణ విషయంలో అధికారులు కాంట్రాక్ట్ దారులు నాణ్యత ప్రమాణాల పాటించి పటిష్టమైన రోడ్ల ను నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోకా తాతయ్య,దున్నా సత్యనారాయణ,తరగల శ్రీను, కోకా భీమయ్య,కోకా ఆదినారాయణ,పిల్లారిశెట్టి ఏసు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమంత్ కుమార్,కాంట్రాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పామ్ మెడోస్ రిసార్ట్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కు స్వాగతం పలికిన సుబ్బారెడ్డి

కనిగిరి నవంబర్ 28 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యాల సుబ్బారెడ్డి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమం బెంగళూరు పట్టణంలో నిర్వహిస్తున్నందున నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కు గురువారం బెంగళూరులోని పామ్ మెడోస్ రిసార్ట్స్ లో సీఎస్ పురం మాజీ జెడ్పిటిసి ముత్యాల సుబ్బారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముత్యాల సుబ్బారెడ్డి కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి తమ ఆహ్వానం మేరకు విచ్చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, సి ఎస్ పురం మాజీ ఎంపీపీ తోడేటి అల్లూరయ్య, పీసీ పల్లి మాజీ జెడ్పిటిసి సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి, వెంకీ, దుగ్గిరెడ్డి భాస్కర్ రె

విద్యాధరపురం బైపాస్ రోడ్ లో సర్వీస్ రోడ్డు, ఫుడ్ కోర్ట్ ఏర్పాటుతో అభివృద్ధి

● వాకింగ్ ట్రాక్, సర్వీసు రోడ్డు తో నూతన శోభ సంతరించుకొంటుంది ● 45వ డివిజన్ టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ

విజయవాడ పశ్చిమ నవంబర్ 28:(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక విద్యాధరపురం బైపాస్ రోడ్డువెంబడి సర్వీస్ రోడ్లు, వాకింగ్ ట్రాక్, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం వలన 45వ డివిజన్ అభివృద్ధి చెందగలదని, నూతన శోభ సంతరించుకొంటుందని 45 డివిజన్ టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ చెప్పారు. గురువారం డివిజన్లోని బాలాజీ కాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైలవరపు కృష్ణ మాట్లాడుతూ బైపాస్ రోడ్డు వెంట అనేకమంది కార్పొరేషన్ కు ఏ విధమైన టాక్స్ లు చెల్లించకుండా అనధికారిక వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, తద్వారా కార్పొరేషన్ ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లు తోందని చెప్పారు. అలాగే వెహికల్ టాక్స్ లు కూడా లేకుండా వ్యాపారం చేస్తున్నారన్నారు. బైపాస్ రోడ్డు వెంట ఉన్న ఆక్రమణదారులను తొలగించి ప్రజల సౌకర్యం కోసం సర్వీస్ రోడ్డు, వాకింగ్ ట్రాక్, ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయడం మంచిదని వివరించారు. అలాగే బైపాస్ రోడ్డు సితార జంక్షన్ వద్ద అన్ని వసతులతో చక్కటి పార్కును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని తాము విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు వలన ప్రతినెల కార్పొరేషన్ కి లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని, తద్వారా ఆ నిధులతో డివిజన్ అభివృద్ధికి ఉపయోగపడతాయని వివరించారు. బాలాజీ కాలనీకి చెందిన మహిళలు ప్రగతి, ఝాన్సీ తదితరులు మాట్లాడుతూ తమ బాలాజీ కాలనీ లోకి భారీ వాహనాలు తరచూ రావడం వలన తాము అనేక ఇబ్బందులు పాలవుతున్నామని చెప్పారు. అందుకే బాలాజీ కాలనీకి పడమర వైపు రోడ్డులో భారీ వాహనాలు రాకుండా గడ్డర్లను ఏర్పాటు చేయవలసిందిగా కార్పొరేషన్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. బాలాజీ కాలనీలో ఇసుక లారీలు, ట్రాక్టర్లు రాత్రి పగళ్ళు లోడింగ్ అన్ లోడింగ్ లు చేస్తుండడంతో తీవ్రమైన దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. అలాగే రాత్రివేళ కాలనీలోకి గంజాయి బ్లేడ్ బ్యాచ్ వాళ్ళు చొరబడి స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. బాలాజీ కాలనీ సమీపంలోని బైపాస్ రోడ్ లో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తే అక్కడ ప్రజల సందడి పెరిగి తమ కాలనీకి కొంత రక్షణగా ఉంటుందన్నారు. బైపాస్ రోడ్డు వెంబడి చక్కటి పార్కును ఏర్పాటు చేయాలని ,బైపాస్ రోడ్డుకు సర్వీస్ రోడ్లు, వాకింగ్ ట్రాక్ ,ఏర్పాటు చేసి ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేయడం తమ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని పలువురు మహిళలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశంలో బిజెపి నాయకులు రెడ్డిపల్లి రాజు, టిడిపి నాయకులు తోట సాంబయ్య, శివ, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అధర్శప్రాయుడు. జ్యోతిరావు పూలే- బిసి నాయకులు

కైకలూరు నవంబర్ 28 (వార్తా ప్రభ)మహాత్మా జోతీరావు పూలే 134 వర్ధంతి పురస్కరించుకుని కైకలూరు నియోజకవర్గ జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కైకలూరు కోరుకొల్లు సెంటర్ లో ఉన్న మహాత్మాజోతీరావు పూలే శిలావిగ్రహాని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ ప్రధాని కార్యదర్శి బలే చిరంజీవి మాట్లాడుతూ, మహత్మ జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శ ప్రాయుడని పూలే దంపతులు ఇద్దరు కులమతాలకు అతీతంగా విధ్యను అందించారని వారు చూపిన మార్గమే.ఈ రోజు దేశ వ్యాప్తంగా విధ్యానిలయాలు ఏర్పాటు కావడానికి కారణం అని అన్నారు.ఉపాధ్యక్షుడు దొడ్డాకుల నాంచారయ్య కోశాధికారి కారి కట్టా నాగరాజు మరియు ఆచవరం ఎంపీటీసీ బుర్ల నాగరాజుమరియు పలువురుబిసి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ నియోజకవర్గ బి సి సెల్ తెదేపా అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్

ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే కి ఘన నివాళులు

విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో చిట్టి నగర్ 47వ డివిజన్లో భాను ప్రకాష్ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎం ఎస్ బేగ్ ముఖ్య అతిథిగా పాల్గొని పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆనాడు సంఘంలో ఉన్న కుల వివక్షతను. అంటరానితనాన్ని. రూపుమాపడానికి. పూలే తన జీవితాన్ని ఫణంగా పెట్టి ఎన్నో త్యాగాలు చేశారని . ఆనాడు సంఘంలో మహిళలకు విద్యాబుద్ధులు నేర్పేవారు కాదని దానిని రూపుమాపేందుకు తన భార్య అయినటువంటి సావిత్రిబాయి పూలే కి తానే స్వయంగా విద్యను నేర్పి వారి ఇరువురు కలిసి మహిళల కోసం ప్రత్యేకంగా ఒక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యాబుద్ధులు నేర్పే వారని కొనియాడారు. అలాగే పశ్చిమ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ ఆనాడు సంఘంలో బాల్యవివాహాలు చేయడం ఆచారంగా ఉండేదని దానివల్ల చిన్న వయసులోనే భర్తను కోల్పోయిన మహిళలను చాలా నీచులుగా చూసే వారిని. అలాగే కొన్ని కులాలవారు భర్త చనిపోయిన మహిళలను సతి సగమనం చేసే ఆచారాలను రూపుమాపి. భర్త చనిపోయిన మహిళలకు పునర్వివాహాలు. జరిపించి అలాగే భర్తతోపాటు భార్యను చితి చేసే చర్యలను అప్పడానికి ఎంతో పడ్డారని పూలే దంపతుల త్యాగాలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమములో. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయం కార్యదర్శిసారేపల్లి రాధాకృష్ణ ,47వ డివిజన్ ప్రధాన కార్యదర్శి మక్కెన భాస్కర్. పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు. డివిజన్ తెలుగు యువత అధ్యక్షులు గడ్డిపాటి కిరణ్ చౌదరి కంబాల దుర్గారావు. పార్టీ సీనియర్ నాయకులు దారా సైదులు, డివిజన్ నాయకులు చిలక రాంబాబు, ఎస్ కె భాషా, భాయ్ సయ్యద్ అహ్మద్, కానుశ్ల చంద్రశేఖర్‌రెడ్డి చర్ల అశోక రాజ్‌ముగడ దుర్గారావు బూర కనకారావు. ఎస్ కే సత్తార్ ఆళ్ల మోహన్ రావు గోలు శ్రీను తమ్మిన శేఖరు పైలా సతీష్ పెంటపల్లి బాజీ వీర్ల వాసు ఉమామహేశ్వరరావు ఆత్మరాము, మాదాల తిరుపతిరావు యాదవ్ లండ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 10 నుంచి 12 వరకూ కృష్ణా తరంగ్ 2024 పోటీలు

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కేబిఎన్ కళాశాల వేదిక గా ఈ పోటీలు

విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)యూనివర్శిటీ అనుబంధ కళాశాలలకు సాంస్కృతిక పోటీలువిద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని మేల్కొలిపి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు, మనోవికాసం కలిగించేందుకు కృష్ణా తరంగ్ 2024 పేరుతో యూనివర్శిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులకు ఏటా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలకు సంబంధించిన బ్రోచరు ని గురువారం సాయంత్రం కేబిఎన్ కళాశాల్లో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విడుదల చేశారు.ఈ ఏడాది పోటీలు డిసెంబరు 10,11, 12 తేదీల్లో విజయవాడ, పాతబస్తీలోని కె.బి.ఎన్. కళాశాలలో జరుగుతాయి. కృష్ణా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న అన్ని కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు, మ్యూజిక్, డ్యాన్స్, లిటరరీ ఈవెంట్స్, దియేటర్ ఆర్ట్స్, పైన్ ఆర్ట్స్ అనే ఐదు విభాగాల్లో పోటీలు జరుగుతాయని కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, కళాశాలలో ఏ ఓ,బోధనా సిబ్బంది తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు నిర్దేశిత ఫార్మాట్ లో తమ వివరాలను Kankrishnatarang@gmail.com అనే ఈ మెయిల్ కు పంపించాలి. ఫార్మాట్ లు యూనివర్సిటీ వెబ్ సైట్ https://kru.ac.in/ లో అందుబాటులో ఉంటాయి. ఇతర వివరాలకు 9951167965 నంబరులో సంప్రదించవచ్చన్నారు. యూనివర్శిటీ స్థాయి విజేతలను త్వరలో జరుగనున్న సౌత్ జోన్ లెవల్ పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎం.వి. బసవేశ్వరరావు (రక్టార్. కృష్ణా యూనివర్శిటీ), డాక్టర్ టి. శ్రీనివాసు (సక్రటరీ, కబిఎన్ కాలేజీ), డాక్టర్ జి. కృష్ణవేణి (ప్రిన్సిపాల్, కెబిఎన్ కాలేజీ), డాక్టర్ కె.రామకృష్ణ (కో కన్వీనర్, కృష్ణాతరంగ్), డాక్టర్ వి.నారాయణరావు (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, హిందూ హైస్కూల్స్ కమిటీ), పి. ఎల్.రమేష్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు (వైస్ ప్రిన్సిపాల్, కెబిఎన్ కాలేజీ), డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు (వైస్ ప్రిన్సిపాల్, కెబిఎన్ కాలేజీ) సమావేశంలో పాల్గొన్నారు.

రాచపట్నం గ్రామంలో పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సా శిబిరం.

● లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించి,పేయ్య దూడలను పొందండి.డాక్టర్ శ్రీనివాస్. డాక్టర్ ముస్తఫా ఖాన్.

కైకలూరు నవంబర్ 28 (వార్తా ప్రభ) కైకలూరు మండలం,రాచపట్నం గ్రామములో పశుసంవర్ధక శాఖ మరియు పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా గర్భ కోశవ్యాధి చికిత్సా శిబిరం నిర్వహించి 82 పశువులకు పరీక్షలు జరిపి మందులను ఉచితంగా అందించి, వైద్యం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశుగణాభి వృద్ధి సంస్థ గన్నవరం కార్య నిర్వహణాధికారి డా. శ్రీనివాస్ రైతులతో మాట్లాడుతూ,లింగ నిర్ధారిత వీర్యమును ఉపయోగించుకొని పెయ్యదూడలను పొంది తద్వారా పాడి ఉత్పత్తిని పెంచుకొని ఆర్థికముగా లబ్ధి పొందాలని కోరినారు. ఒక్కొక్క లింగ నిర్ధారిత వీర్యనాళిక ఖరీదు రూ. 1950/- లని, అందులో ప్రభుత్వ సబ్సిడీ రూ. 850/- పోగా రైతు లబ్దిదారుని వాటాగా రూ.500/- చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.మొదటి ఎదలో ఒక వీర్యనాళికను ఉపయోగించి తదుపరి ఎదలో రెండవ నాళికను (మధ్య సమయం 20 రోజులు) ఉపయోగించినప్పటికీ గీదె చూడి కాని యెడల సదరు రైతుకు ముందుగా చెల్లించిన రుసుము సంస్థ ద్వారా తిరిగి రైతుకు చెల్లించెదరని తెలిపినారు,డా, గంగవరపు రామకృష్ణ, పశు వైద్య అధికారి పశువులకు గర్భకోశ పరీక్షలు జరిపి వైద్యం అందించినారు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ చూడి మరియు పాడి పశువులకు సరైన పోషణ ఇవ్వాలని అదేవిధంగా 3 నెలల దూడల స్థాయి నుండి గర్భం ఎదుగుదల ప్రారంభమవుతుందని, కాబట్టి దూడల యాజమాన్యం మరియు పోషణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దూడలకు షెడ్యూలు ప్రకారం ఏలికపాముల మందు మరియు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.కైకలూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా, పఠాన్ ముస్తఫా ఖాన్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మొత్తం 21 వ. పశుగణన కార్యక్రమం జరుగుతుందని రైతులందరూ తమ పశువుల వివరములు మీ వద్దకు వచ్చిన ఎన్యూమరేటర్స్ కి పూర్తి స్థాయిలో ఇవ్వవలసినదిగా కోరినారు.గ్రామములోని అన్నీ కుటుంబాల వివరాలు ఆన్లైన్ చేయవలసిఉన్నందున పశువులు లేని వారు కూడా వారి వివరములు ఎన్యూమరేటర్స్ కి ఇచ్చి సహకరించవలసిందిగా గ్రామస్తులందరినీ కోరినారు.ఈ కార్యక్రమంనకు డా. ప్రహర్ష ధన శ్యామ్ఎ. లోకేష్, రాచపట్నం పశు సంవర్ధక సహాయకులు మరియు ఇతర పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు పట్టణంలో అట్టహాసంగా మహబూబ్ సుబహాని 48వ గంధ మహోత్సవం

పామూరు నవంబర్ 28 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో పీరానేపీర్, అబ్దుల్ ఖాదర్ జీలాని, గౌసే పాక్ సందాని శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుబహాని వారి 48వ గంధ మహోత్సవం పామూరు పట్టణంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దర్గా డెకరేషన్ షేక్ పత్తు మస్తాన్ s/o లైబ్రరీ మీరా సాహెబ్, ఆర్ఆర్ రఫీ, బీడాలు షేక్ మహబూబ్ పీరా స్టార్ వాచ్ కో, లైటింగ్ డెకరేషన్ ఖాజా రహమతుల్లా కెఎన్ఆర్ జ్యువెలర్స్, షేక్ గయాజ్ ఇంటి నుండి కరెంటు డెకరేషన్ లతో, మేళ తాళాలతో, ఫకీర్ల గానలాపనలతో, బాణా సంచలనతో అంగరంగ వైభవంగా, గ్రామంలో గొప్ప ఊరేగింపుతో స్వామి వారి జెండా దర్గా వద్దకు చేరింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం షేక్ పులి ఖాసిం, కీర్తిశేషులు, ప్రముఖ వ్యాపారవేత్త షేక్ బాలేరంతు సాహెబ్ కుమారుడు హాజీ గౌస్, ఆర్ ఎస్ విజన్ రెడ్ శాండిల్ ప్రొప్రైటర్స్ టీం అధ్యక్షులు షేక్ ఖాజా మస్తాన్(కానిస్టేబుల్) షేక్ అబ్దుల్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సయ్యద్ గౌస్ బాషా (ఎస్ఎంఎస్ డీజే) ఇంటి వద్ద నుండి భారీ ఊరేగింపుతో మేడ తాళాలతో భక్తుల సందడితో మహబూబ్ సుబహాని వారి గంధం దర్గా వద్దకు చేరింది. మెగా ఈవెంట్స్ వారిచే మ్యూజికల్ నైట్, బెంగళూరు వారిచే ఖవాలి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దర్గా కమిటీ సభ్యులు గంధం మహోత్సవ ఆద్యంతం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆకుల శ్రీనివాస్ ను పరామర్శించిన ఐక్య కాపునాడు అధ్యక్షులు బేతు రామ్మోహన్

విజయవాడ పశ్చిమ, నవంబర్ 28, (వార్తా ప్రభ ప్రతినిధి): పుత్ర శోకం తో తల్లడిల్లు తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాజకీయ నాయకుడు ఆకుల శ్రీనివాస్ కుమార్ ను ఐక్య కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు బేతు రామమోహనరావు గురువారం ఉదయం భవానీపురం లోని ఆయన స్వగృహం లో కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. భగవంతుడు ఆకుల శ్రీనివాస్ కి మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారి కుటుంబ సభ్యులు కి ప్రగాఢ సానుభూతి తెలియ చేసారు. అలాగే ఆకుల శ్రీనివాస్ ను అల్లం పూర్ణ, సీనియర్ పాత్రికేయులు యేమినేని వెంకట రమణ, తిరుమలశెట్టి నాగేశ్వరావు, అలాగే విశ్వనాధరవి,తోట సాంబశివరావు, అబ్దుల్ ఖాదర్,దుక్కా వేణు, దూబ తిరుపతి నాయుడు, మేళం చిన్న, పొదిలి చంటిబాబు, తదితరులు పరామర్శించారు.

బాలలుండే చోటు బడి!

బాలలుండే చోటు
భువిని పాఠశాలలు
వారి భవితకు లోటు
ఉంటేనే ఇడుములు
బడిలోనే బాల్యము
అగునోయ్! బంగారము
ఉన్నత వ్యక్తిత్వము
దిద్దుకొనును రూపము
పవిత్రమైన మందిరము
బడి ఎంతో సుందరము
అనుదినము పిల్లలను
పంపాలి అందరము
నిర్లక్ష్యం చేస్తే
బడిని మానివేస్తే
ఎదుగుదలకు గండి
నిజాలు తెలుసుకోండి
బడిలేని బాల్యమే!
పరికింప నరకమే!
బడి ఈడు పిల్లలను
చదివింప ధర్మమే!
బాలలను చదివించుట
మన కనీస బాధ్యత
ఈ సత్యము ఎరుగుట
జీవితాన ధన్యత

-గద్వాల సోమన్న,
9966414580

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కృషితో మండలాధ్యక్షులు రామినేని రాజా ఆధ్వర్యంలో పంపిణీ

ఇబ్రహీంపట్నం నవంబర్ 28(వార్తా ప్రభ ప్రతినిధి):-ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఐదుగురు లబ్ధిదారులకు ఆర్థిక సాయం మంజూరయ్యాయి. ఆ చెక్కులను గురువారం నాడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రామినేని రాజశేఖర్ (రాజా) ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తుమ్మలపాలెం గ్రామానికి, చెందిన సోడి మౌనిక కి రూ.41,500 వేలు, రొంపిచర్ల సుబ్బారావు కు రూ.25,524 వేలు, జూపూడి గ్రామానికి చెందిన ఉండవల్లి పరసయ్య కు రూ.2,00,083 వేలు, కాచవరం గ్రామానికి చెందిన మదల నరసింహారావు కు రూ.1,67,845 వేలు కోటికలపూడి గ్రామానికి చెందిన ఏడ్లూరి సంపూర్ణమ్మా కి రూ.1,87,375 వేలు సీఎం సహాయ నిధి నుండి మంజూరయ్యాయి.లబ్ధిదారులకు కష్టం వచ్చినా వెంటనే స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ దృష్టికి రామినేని రాజా తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సీఎం సహాయనిధికి సిఫార్సు చేశారు.ఆర్థిక సాయం అందడంతో లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.చెక్కులతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంపిన లేఖలను కూడా లబ్ధిదారుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు కోటికలపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, చిలుకూరు గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు అవిటి రాజేశ్వరరావు,గొరనేని పిచ్చే శ్వరరావు, బొంత గంగరాజు, నరసింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఒకరోజు ముందుగానే డిసెంబర్ నెల పెన్షన్ల పంపిణీ

ఇబ్రహీంపట్నం నవంబర్ 28(వార్తా ప్రభ ప్రతినిధి):- డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం ప్రభుత్వ శెలవు కావడంతో ఆరోజు పంపిణీ చేయనున్న పెన్షన్లను ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 30వ తేదీన పంపిణీ చేయనున్నట్లు ఇబ్రహీంపట్నం ఎండిఓ సునీత శర్మ తెలిపారు. అందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు శనివారం ఉదయం 5.00 గంటల నుండి ఇబ్రహీంపట్నం మండలములోని అన్ని గ్రామ పంచాయితీలలోని సిబ్బంది ఇంటింటికి వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తారని తెలిపారు.

సమసమాజ స్థాపనకు పోరాడిన యోధుడు పూలే

ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):- సమసమాజ స్థాపన కోసం పోరాడిన యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలే వర్ధంతిని కొండపల్లిలో గురువారం నిర్వహించారు. ఎర్ర వంతెన సమీపంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి పూలే కృషి చేశారని కొనియాడారు. మహనీయుడు పూలే అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు, కె.దిలీప్ కుమార్, పి.శ్రీనివాస రాజు, కె.ప్రకాష్, వాసు, ఫణి, సైదులు, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

భవానీ దీక్షా విరమణ క్యూ లైన్ పనులు ప్రారంభం

విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై దేవస్థానం లో తేదీ. 21-12-2024 నుండి 25-12-2024 వరకు జరగబోవు భవానీ దీక్షా విరమణలు పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో రానున్న భవానీ భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయుటలో భాగముగా గురువారం కేనాల్ రోడ్ వద్ద ఉన్న వినాయక స్వామి వారి దేవస్థానం వద్ద ఆలయ ఈవో కె ఎస్ రామరావు సమక్షంలో వైదిక సిబ్బంది అమ్మవారికి పూజలు నిర్వహించి, వినాయక స్వామి వారి గుడి నుండి క్యూ లైన్ పనులు ప్రారంభించారు. అనంతరం ఫూట్ రోడ్ ఓం టర్నింగ్ వద్ద నుండి కూడా పూజలు నిర్వహించి, క్యూ లైన్ పనులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తో పాటుగా ఈఈ టి.వైకుంఠ రావు గారు, డిప్యూటీ ఈ ఈ లు, ఏ ఈ ఈ లు, వైదిక సిబ్బంది మరియు ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించాలని ఏ ఐ వై ఎఫ్ వినూత్న నిరసన ధర్నా

విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) వాలంటీర్ల మోకాళ్ళతో నిలబడి నిరసన తెలిపిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు తన టీమ్ తో ఈ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లను కొనసాగించాలని వాలంటీర్లకు న్యాయం చేయాలని వాలంటీర్ వ్యవస్థ కావాలని విజయవాడ చిట్టినగర్ సెంటర్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలంటీర్లు జీవితాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్డీఏ కూటమి చేసిన ప్రకటనలు నిరసిస్తూ మోకాలు దండ నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు మాట్లాడుతూ ఉగాది పండగ రోజు శుభవార్త చెప్తానని నమ్మ పలికి వాలంటీర్ల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు వాలంటీర్ల జీవితాలను తలకరింతలుగా చేశారని వాలంటీర్లను నమ్మించి గొంతు కొచారని అన్నారు. శాసనమండలి సమావేశాల్లో వాలంటీర్ వ్యవస్థ లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ప్రకటించడం సిగ్గుచేటని, ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎన్డీఏ కుటమికి వాలంటీర్లు వ్యవస్థ లేదనేటువంటి విషయం తెలియదా అని , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో వాలంటీర్లు తీసిన హామీ ప్రకారం వాలంటీర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలు ప్రకారం 260000 మంది వాలంటీర్లకు న్యాయం చేస్తూ ప్రకటించాలని, వాలంటీర్ల వ్యవస్థ లేదని మంత్రి ప్రకటించడం సిగ్గుచేటని ఎన్నికల సమయంలో వాలంటీర్ల వ్యవస్థను వాలంటీర్లను గత ప్రభుత్వం అన్యాయం చేసిందనే విషయం ఈ ప్రభుత్వ పెద్దలకు తెలియదా అని 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబునాయుడు నిబద్ధత నిలబెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ గురించి సరైనటువంటి పద్ధతి ప్రకారం నియామకాలు చేయకపోతే ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం ఉన్నటువంటి వాలంటీర్లను కొనసాగిస్తూ వాళ్లకు ఉద్యోగ భద్రత కలిగిస్తూ ప్రస్తుతం ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని కోరారు. గత ఐదు నెలలుగా బకాయిలు చెల్లించాలని ఎన్నికల హామీ ప్రకారం పదివేల గౌరవ వేతనం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసినటువంటి వాలంటీర్లను మానవతా హృదయంతో కొనసాగిలా

చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కోరారు.వాలంటీర్ల సమస్యను పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి మమత,రాజకుమార్, రమేష్, అబ్బుల్, ఏ మురళి, జి వాణి, ఎన్ సుసన్న , కాంచన తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు కాలువ ఆధునీకరణ ప్రక్రియకు చర్యలు తీసుకోవాలి

విజయవాడ జలవనరుల శాఖ సర్కిల్ నూతన ఎస్.ఇ., ఆర్.మోహనరావుకు విజ్ఞప్తి చేసిన "ఆళ్ళ"

విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)జలవనరుల శాఖ విజయవాడ సర్కిల్ నూతన సూపరింటెండింగ్ ఇంజనీరుగారాజప్రోలు మోహనరావు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గురువారం సాయంత్రం విజయవాడఇరిగేషన్ కాంపౌండ్లోని సర్కిల్ కార్యాలయంలో జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావునూతన సూపరింటెండింగ్ ఇంజనీరు మోహనరావును మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కఅందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు సూతనఎస్.ఇ.తో మాట్లాడుతూ విజయవాడ సర్కిల్ పరిధిలోని ఏలూరు కాలువ కింద ఉమ్మడి కృష్ణా,పశ్చిమ గోదావరి జిల్లాల్లో 1,20,000 ఆయకట్టు వుందని గత వై.సి.పి. ప్రభుత్వ హయాంలో ఈకాలువ ఆధునీకరణ పనులకు నిధులు ఇవ్వకపోవటంతో కాలువ కట్టలు పూర్తిగా బలహీనమై,ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏలూరు కాలువ కట్టలకు 10 చోట్ల గండ్లు పడ్డాయని,తరువాత తాత్కాలిక మరమ్మతులు చేశారని, ప్రస్తుతం గండ్లు బలహీనంగా ఉండటం వలనడిజైన్డ్ డిశ్చార్జి 1600 క్యూసెక్కులు కాగా ప్రస్తుతం 1000 క్యూసెక్కులు కూడా నీరు రావటంలేదని, వచ్చే సీజన్లో ఏలూరు కాలువను పూర్తిస్థాయిలో ఆధునీకరించి కాలువ చివరి ప్రాంతంవరకు సాగునీరు వెళ్ళటానికి చర్యలు తీసుకోవాలని ఎస్.ఇ. మోహనరావు దృష్టికి తీసుకువచ్చారు.ఆయన దీనిపై స్పందిస్తూ ఈ విషయాన్ని జలవనరుల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళిఏలూరు కాలువ ఆయకట్టు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోవిజయవాడ జలవనరుల శాఖ సర్కిల్ డిప్యూటీ ఎస్.ఇ. ఎల్.కృష్ణప్రసాద్, కె.ఇ. డివిజన్ ఎగ్జిక్యూటివ్ఇంజనీరు కొడాలి బాబు, కె.సి. డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రావెళ్ళ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నార్తులకు అండగా నిలవాలన్నది విజయమ్మ మాట!!

● ప్రజా సేవకు, సమాజ సేవకు జీవితం అంకితం ● కష్టాల్లో ఉన్నవారికి తోడ్పాటును అందిస్తాం ● రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)అన్నార్తులకు అండగా నిలవాలన్నది విజయమ్మ మాట అని తెలిపారు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. ఈ మేరకు గురువారం విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్త్ర 41 రోజుల నిత్య అన్నదాన వేదిక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ వర్ధంతి సందర్భంగా ఘనంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తన సహస్తాలతో అన్నార్తులకు భోజనం వడ్డించి మాట్లాడారు. ప్రజా సేవకు, సమాజ సేవకు జీవితం అంకితం అని అన్నారు. కష్టాల్లో ఉన్నవారికి తోడ్పాటును అందిస్తాం అని అన్నారు. ఆకలితో అలమటించే అన్నార్తుల కడుపు నింపాలన్నది ధర్మశాస్త్ర గొప్ప ఆలోచన అని అభినందించారు.

ఉపాధి హామీ పథకంలో భారీగా నిధులు దుర్వినియోగం

కలువాయి నవంబర్ 28 (వార్తాప్రభ) నెల్లూరు జిల్లా కలువాయి మండలం చిన్న గోపవరం పంచాయతీ లో జరిగిన ఉపాధి హామీ పథకం లో భారీ గా నిధులు దుర్వినియోగం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సోషల్ అడిట్ లో వాస్తవాలు బయట పడ్డాయి.ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న ఈ సి శ్రీనివాసులు టీఏ ప్రసన్న వెంకటేశ్వర్లులను సెస్పెండ్ చేశారు.గ్రామాలలో లేని వారిని పనులకు వచ్చినట్లు మస్టర్లు వేసి డబ్బులు స్వాహా చేశారు.ఈ అవకతవక లపై స్టేట్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ భవాని హర్ష ద్వామా పీడీ గ్రామం లో విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామం లో కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలువాయి ఎంపీడీఓ ఆఫీస్ లో రికార్డులను పరిశీలించారు.వారి వెంట అంబుట్స్ మెన్ వెంకట్ రెడ్డి ఎస్ టీ ఏం కోనయ్య ఎంపీడీఓ నరసింహ రావు డిస్టిక్ విజినెస్ ఆఫీసర్ విజయ లక్ష్మి ఏపిడి శంకర్ నారాయణ తదితరులు ఉన్నారు.

ప్రియాంకా గాంధీకి కాంగ్రెస్ నేతల అభినందనలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):- ఇటీవల వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో భారీ విజయం సొంతం చేసుకున్న ప్రియాంకా గాంధీ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్, పీసీసీ మాజీ కార్యదర్శి పోతురాజు ఏసుదాసు అభినందనలు తెలిపారు. గురువారం వారు ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ ఇందిరాగాంధీ మనుమరాలు ప్రియాంకా గాంధీ తొలిసారిగా లోక్ సభ లో అడుగుపెట్టారన్నారు. రాజ్యాంగాన్ని చేతబట్టి ఆమె ప్రమాణం చేయడం విశేషమన్నారు. రాబోయే రోజుల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తారన్నారు. ప్రియాంక మరో ఇందిరాగాంధీలా బీజేపీ, మోదీ, అమిత్ షాల ప్రభుత్వాన్ని నిలదీయడం ఖాయమన్నారు. అభినందనలు తెలిపిన వారిలో చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, అక్కల ప్రసాద్, రాగాల రాము, చెరుకు ఆనందరావు, పోతురాజు థామస్ పాల్ ఉన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయం

అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ పర్యటన

శేరిలింగంపల్లి,నవంబర్ 28 (వార్తాప్రభ):మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్ లో తలెత్తినటువంటి డ్రైనేజీ సమస్యను హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్,ఎస్.బి డీజీఎం వెంకటేశ్వర్లు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ విలేజ్ లో తలెత్తినటువంటి భూగర్భ డ్రైనేజి సమస్య ను సివారేజ్ బోర్డు అధికారులతో కలిసి పరిశీలించడం జరిగినదని,డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని,డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించి మియాపూర్ విలేజ్ వాసులకు అందుబాటులకు తెచ్చే విధంగా పనులు వేగవంతం చేయాలని తెలియజేయడం జరిగినదని,పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో మియాపూర్ డివిజన్ లో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని, అలానే ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని,పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.అదేవిధంగా సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,డివిజన్ గా తీర్చిదిద్దుతామని శ్రీకాంత్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సునీత,వర్క్ ఇన్స్పెక్టర్ లింగయ్య,స్థానిక నాయకులు మహేందర్ ముదిరాజ్,రామచంద్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్,సాయి గౌడ్,సతీష్ చారి,తదితరులు పాల్గొన్నారు.

పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే కి ఘన నివాళులు

విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి పోతిన వెంకట మహేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక ఉద్యమకారులని వారు అట్టడుగు వర్గాలకు బహుజనులకు విద్య యొక్క ప్రాధాన్య తెలియజేసి ప్రతి ఒక్కరూ చదువుకునేలా కృషి చేశారని పూలే సామాజిక ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సాహూ మహారాజ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆ సామాజిక ఉద్యమ పోరాటాన్ని కొనసాగించారన్నారన్నారు.

కూటమి ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుంది.

కుల గణన చేపట్టాలి. పులులకు సింహాలకు చెట్లకు పుట్లకు లెక్కలు ఉన్నాయి బీసీల జనాభా లెక్కలు ఎందుకు తీయరని పోతిన మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిగ్గతీశారు.పక్కన ఉన్న తెలంగాణలో కుల గణన చేస్తుంటే ఆంధ్రప్రదేశ్లో కుల గణన ఎందుకు చేయడం లేదు.చంద్రబాబు బీసీల ద్రోహిగా మారిపోతున్నారనిపిస్తుంది.జనాభాలో సగం టిడిపితో మనం అని ఎన్నికల ముందు వరకు బీసీల కోసం నినాదాలు ఇచ్చిన మీరు ఎన్నికల ఫలితాల తర్వాత బీసీలపై ప్రేమ ఎందుకు తగ్గిపోతుందో చంద్రబాబునాయుడు సమాధానం చెప్పాలని పోతిన డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లను పునరుద్దించాలంటే కచ్చితంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కుల గణన చేసి తీరాలి.గతంలో బీసీ ఉపకులాలకున్న 14 కార్పొరేషన్లకు జగన్మోహన్ రెడ్డి 56 కార్పొరేషన్లు గా పెంచారు .చంద్రబాబు నాయుడు ప్రస్తుతం 56 కార్పొరేషన్లు గాను కేవలం 15 కార్పొరేషన్లకే చైర్మన్ లను సభ్యులను నియమకం చేసి 40 బీసీ ఉపకులాల కార్పొరేషన్లను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి కన్నా మిన్నగా బీసీలకు మేలు చేయాలంటే 139 బీసీ కులాలకు 139 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్నారు.ఉపముఖ్యమంత్రి పదవుల్లో చంద్రబాబు నాయుడు బిసి ఎస్సి ఎస్టి ముస్లిం వర్గాలకు మోసం చేశారు. సామాజిక న్యాయం చేస్తామని పదేపదే మాట్లాడి ఈ వర్గాలకు ఉపముఖ్యమంత్రి పదవులు ఇవ్వకుండా సామాజిక మోసం చేశారని దుయ్యబట్టారు.ఆదరణ ,విదేశీ విద్య ,బిసి కార్పొరేషన్ల ఏర్పాటు వంటి పథకాలపై ఎంతవరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదు.జగన్మోహన్ రెడ్డి బీసీలను రాజ్యసభ సభ్యులను చేశారు. వారిలో ముగ్గురు బీసీలు నేడు రాజీనామా చేశారు. చంద్రబాబు నాయుడు రాజీనామా చేసిన బీసీల స్థానంలో తిరిగి బీసీలనే నియమకం చేయాలని పోతిన డిమాండ్ చేశారు.డిసెంబర్ నెలలో కుల గణన కోసం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని పోతిన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వెన్న శివశంకర్ , గంగాధర్ , పొట్నూరి శ్రీను , నూనె సోమశేఖర్, తవ్వ మారుతి ,ఎం హనుమాన్ , నేమల సంజీవరావు, సబినకర్ నరేష్, బందెచోడ్ శ్రీనివాస్ , పిళ్ళా రవి , షాహినా, రాము గుప్త, తమ్మిన రఘు, జెల్లీ రమేష్, సుకశి భాను,బేతాళ రవికుమార్,మారుపిళ్ళ చిన్నారావు, బండారు నూకరాజు, షేక్ బాషా, సోమి మహేష్, రవీంద్ర, ఏసు, గోపి , తేజ, సంజీవరెడ్డి, మనీ, పైలా రోహిత్, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేటి దీక్షా దివాస్ ను విజయవంతం చేయండి- బా.రా.స.నేత రవీందర్ యాదవ్.

శేరిలింగంపల్లి,నవంబర్ 28 (వార్తాప్రభ):నేటి దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.పెద్ద ఎత్తున భారాస శ్రేణులు పాల్గొనాలని కోరారు.ప్రత్యేక తెలంగాణ కోసం కేసీఆర్ దీక్షా దివాస్ చేపట్టారని గుర్తు చేశారు.ఆ రోజును ఘనంగా నిర్వహించాలని,తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజుగా అభివర్ణించారు. ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు వివరించాలని భారాస శ్రేణులకు తెలిపారు.తెలంగాణ కోసం కేసీఆర్ ఆ నాడు ప్రాణత్యాగానికి కూడా వెనకాడలేదని కొనియాడారు. కేసీఆర్ చేసిన పోరాటంతో ఢిల్లీ తలవంచిందన్నారు. హస్తిన పెద్దలను తెలంగాణ ఇచ్చేలా చేసిన ఘనత కేవలం కేసీఆర్ పోరాటమేనని గుర్తు చేశారు.ఆయన గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందని రవీందర్ యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లిలోని భారాస శ్రేణులు పెద్ద ఎత్తున దీక్షా దివాస్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై కేసీఆర్ పోరాట స్ఫూర్తితో పోరాదనున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు.తెలంగాణలో రానుంది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన పోరాటంతో దెబ్బకు రేవంత్ రెడ్డి దిగివచ్చి అదానీ 100 కోట్లను వెనక్కి ఇచ్చారన్నారు. తెలంగాణను గుజరాతీ గులామ్ లకు అప్పగిస్తామంటూ అసలైన తెలంగాణ వాదులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. భవిష్యత్ లో మరిన్ని పోరాటాలు చేయడానికి గులాబీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని,ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై నిలదీస్తూనే ఉంటామని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

ఆపదలో ఉన్నవారికి ఆపద్బందువు సీఎం సహాయనిధి....

కుత్బుల్లాపూర్ నవంబర్ 28 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన దాదాపు 23 లక్షల రూపాయల విలువగల 61 మంది "సీఎం సహాయనిధి" లబ్ధిదారులకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన సీఎం సహాయనిధి చెక్కులను గురువారం పంపిణీ చేయడం జరిగిందని, నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరిష్, నిజాంపేట్ కార్పొరేటర్ గాజుల సుజాత, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు ఎత్తరి మారయ్య,అడ్వకేట్ కమలాకర్, కిషోర్ చారి, ఇస్మాయిల్, మహేష్, వెంకటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

"రావు గారి వంటలు" రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెట్ బషీరాబాద్ నవంబర్ 28 (వార్తాప్రభ) : కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఎన్సీఎల్ నార్త్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన "రావు గారి వంటలు" రెస్టారెంట్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రుచికరమైన రుచులను అందజేస్తూ రావు గారి వంటలు మంచి పేరును గడించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శిరీష ప్రవీణ్, నాయకులు ఉప్పల రమేష్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, స్థానికులు జగన్ మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెడిద రాము, బి.వేణు, విశ్వనాధ రాజు, సోమ శేఖర్, మధు, అప్పా రావు, శ్రీను, పాషా తదితరులు పాల్గొన్నారు.

"మాతృవియోగంలో రాచకొండ సిపి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం".

ఎల్బీనగర్/వార్తప్రభ: (నవంబర్28):మాజీ ఎంపీ గొట్టే భూపతి సతీమణి,రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తల్లి శాంతమ్మ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్,ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సంతాపం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం కరీంనగర్ లోని సుధీర్ బాబు నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.మృతురాలి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ,బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతమ్మ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

దాడి జగన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే ని ఘన నివాళులు

విజయవాడ పశ్చిమ నవంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పంజా సెంటర్ లోని దాడి అప్పారావు టవర్స్ వద్ద బిజెపి నాయకులు దాడి జగన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే కి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆయనకు పలువురు బీసీ నాయకులు నివాళులర్పించారు .ఈ సందర్భంగా నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం ఒక సంఘసంస్కర్తగా ఆయన చేసిన కృషిని పలువురు గుర్తు చేసుకున్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని అలాంటి విప్లవాత్మకమైన మార్పులకు మహిళా సాధికారత కోసం 150 సంవత్సరాల క్రితమే ఆయన మహిళల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజయవాడ నగర అధ్యక్షులు కనిశెట్టి లక్ష్మణరావు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దాడి మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్వాయి దాస్, బుడ్డి, పలివెల బుజ్జి, పోతిన గణేష్, బిజెపి మైనార్టీ నాయకులు షేక్ కరిముల్లా, సురేష్ రెడ్డి, సప్పా శీను, బైపిల్ల చందు, జనసేన నాయకులు నాగూర్ , డొక్కు దినేష్ యాదవ్, చానా బిరుదుకోట రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడే ప్రజా ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు, నవంబర్ 28:(వార్తా ప్రభ ప్రతినిధి) జిల్లా కేంద్రం లో నేడే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ, కళా ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందనీ, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్న జిల్లా కేంద్రం లోనీ డి ఎల్ ఆర్ గార్డెన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు ,

రాయితీలతో ప్రోత్సహించేందుకే సర్వే

అమలాపురం,నవంబర్ 28 (వార్తాప్రభ) : సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు బలోపేతానికి, యూనిట్లన్నింటిని ఒక గొడుగు కింద తెచ్చి అన్ని విధాలుగా రాయితీలతో ప్రోత్సహించేందుకు ఎం ఎస్ ఎం ఈ సర్వేను ప్రభుత్వం చేపట్టిందని డిఆర్డిఏ పిడి డాక్టర్ శివ శంకర ప్రసాద్ తెలిపారు. కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎం ఎస్ ఎం ఈ సర్వే విధి విధానాలపై శిక్షణ డిఆర్డిఏ పిడి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, ఇండస్ట్రీయల్ ప్రమోషన్ అధికారి ఏపీవి మాధురి, డి ఎల్ డి ఓ ఎస్ త్రినాధరావు లు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ప్రభుత్వాల జోక్యానికి తగిన వ్యూహాలు, చర్యల రూపకల్పనకు డేటాబేస్ అత్యంత అవసరమని ఆ దిశగా ప్రభుత్వం సర్వే కొరకు ఉద్యమ్ యాప్ ను రూపొందించిందని తెలిపారు. యూనిట్ ల్యాండు స్కేప్‌ను అర్థం చేసుకోవడం, సవాళ్లను గుర్తించడం, విధాన అభివృద్ధిని తెలియజేయడం, ఫైనాన్స్ యాక్సెస్‌ను సులభతరం చేయడానికి రాయితీలతో ప్రోత్సహించి మార్కెటింగ్ సదుపాయాల కొరకు ఈ సర్వే దోహదపడుతుం దన్నారు. ప్రస్తుతం ఉన్న కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేసి భవిష్యత్తులో మరింతగా విస్తరించేందుకు ఆర్థిక అభివృద్ధికి ఈ సర్వే ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ సర్వే ద్వారా జిల్లాలో ఉన్న సర్వీసు, సేవా ఉత్పత్తి యూనిట్ల స్థిరమైన అభివృద్ధికి సర్వే

తోడ్పాటును అందిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. సామర్థ్యాలు ప్రాతిపదికన కేటగిరీల వారీగా యూనిట్లను విభజించి అన్ని రంగాలుగా సపోర్టుగా నిలిచేందుకు ఉపాధి అవకాశాలు మెరు గు పరిచేందుకు సర్వేను చేపట్టారన్నారు. అదేవిధంగా అన్ని సంస్థలను సంఘటిత రంగంలోకి తీసుకురావడానికి, వ్యవస్థీకృత, అసంఘటిత వ్యాపార సంస్థలతో సహా అన్ని ఎం ఎస్ ఎం ఇ సర్వేను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ అధికారి మాధురి, డి ఎల్ డి వో ఎస్ త్రినాధ రావులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సర్వే విధివిధానాలపై సంపూర్ణమైన అవగాహనను శిక్షణ ద్వారా పెంపొందించారన్నారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం, స్టాండప్ ఇండియా ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ముద్రా స్కీమ్ మొదలైన పథకాల వర్తింపు ISO 9000, ISI మొదలైన నాణ్యమైన ధృవీకరణ పత్రాలను పొందడంలో ఈ సర్వే ద్వారా సహాయం అందుతుందన్నారు. కొత్త ఇండస్ట్రియల్ పార్కులు, ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల స్థాపన అవసరాన్ని అంచనా వేయడం , ప్రస్తుతం ఉన్న ఇండస్ట్రియల్ పార్కులు పార్కులలో అర్హత ఉన్న యూనిట్లకు ప్లాట్ల కేటాయింపు వంటి విషయంలో పూర్తి సహకారం సర్వే ద్వారా అందుతుందన్నారు. ఎం ఎస్ ఎం ఇ అవసరాలు అవసరాల బేస్‌లైన్ డేటాను సంగ్రహించడానికి ఒక సర్వే నిర్వహించి ఈ దిగువ తెలిపిన వివరాలు విపులంగా సేకరించాలన్నారు. తయారీ,సేవ,వాణిజ్య రంగాలు, ఎంటర్ ప్రైజ్ , ప్రమోటర్, పెట్టుబడి,టర్నోవర్ ఉత్పత్తి, సేవ వివరాలు ఉద్యమ్ నమోదు కోసం యూనిట్ నిర్వహకులు తమ పూర్తి వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అందించి సహకరిం చాలన్నారు. ఫార్మలైజేషన్ క్రెడిట్ అసిస్టెన్స్ వివరాలు ఉపాధి,మానవ వనరులు, మార్కెటింగ్ సదు పాయాలు,సర్వే ద్వారా పలురకాల ప్రయోజనాలు పొందే వెసులుబాటు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ సచివాలయాలకు చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బీసీ "మహాత్మా" జ్యోతి రావు పూలే కు ఘన నివాళి

పెనుగంచిప్రోలు,నవంబర్ 28 (వార్తాప్రభ) : అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే. ఆధునిక భారతదేశంలో అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే. ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు. విద్య లేనిదే వివేకం లేదు విద్యతోనే వివేకం విజ్ఞానం వస్తుందని జీవితాంతం దేశంలోని ప్రజలకు విద్యను నేర్పించిన దేశ మొదటి గురువు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి... అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం పెనుగంచిప్రోలు లో తూర్పు బజారు బోసుపేట లో వున్న జ్యోతిరావు పూలే విగ్రహం కు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య బిసి సెల్ నాయకులు కొలిపాక బ్రహ్మం.బిజెపి నాయకురా లు కల్లూరు శ్రీవాణి. ఎస్సి సెల్ నాయకులు లు ముల్లపాటి.రాము టిడిపి సినియర్ నాయకులు చుంచు .రమేష్. జనసేన. నాయకులు తునికిపాటి శివ. బిసి సెల్ నాయకులు. పంగా.వెంకయ్య కొలిపాక.నాగేశ్వరరావు.కొలిపాక నాగబాబు.ఉప్పు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో ఉన్న ఉపాధ్యాయుల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- విద్యా సంవత్సరం మధ్యలో ఉపాధ్యాయులకు శిక్షణ అనాలోచిత నిర్ణయం.
- ఈ ప్రభుత్వంలో ఉపాధ్యాయులపై తీవ్ర మానసిక ఒత్తిడి.
- ఉపాధ్యాయులు అధికారుల టార్గెట్లకు పిట్టల్లా రాలిపోతున్నారు.
- ఇతర శాఖల మాదిరి ప్రతిరోజు బోధనేతర పనులతో ఉపాధ్యాయులను ఇబ్బంది పెడుతున్నారు.
- ప్రభుత్వ పాఠశాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుస్తున్న ప్రభుత్వాలు
- నిందలు మాత్రం ఉపాధ్యాయులపై .
- ఉపాధ్యాయులపై తీవ్ర మానసిక ఒత్తిడి వెంటనే నిలిపివేయాలి.
- ఉపాధ్యాయులను ఆహ్లాదకర వాతావరణంలో కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలి .
- ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

విజయవాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) : ఉదయం 9 గంటల నుంచి రాత్రి పడుకునే వరకు ఉపాధ్యాయులను విద్య వ్యవస్థపై కనీస అవగాహన లేని బోధనేతర సిబ్బంది అజమాయేషి చలా యిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని గత పది సంవత్సరాల నుంచి ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి నెలకొని ఉందని ప్రతిరోజు రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట ఉపాధ్యాయులు ఒత్తిడికి తట్టుకోలేక చనిపోవడానికి బాధ్యత ప్రభుత్వాలు వహించాల్సి ఉంటుందని తక్షణం ఆహ్లాదకర వాతావరణంలో ఉపాధ్యాయులను బోధన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నవ్యా ంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాసరావు లు విజ్ఞప్తి చేశారు. ఇలా చేయని పక్షంలో ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇతర శాఖల మాదిరి ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చింది మొదలు వెళ్లే వరకు బోధనా సంబంధ పనులు తప్ప బోధనేతర పనుల తో నిమగ్నం అయ్యేలా ఏ రోజుకు కా రోజు టార్గెట్లు పెడుతున్నారు అని దీని ప్రభావం విద్యార్థుల చదువుపై ఉంటుందని ఇది విద్యా వ్యవస్థకు సరైనది కాదన్నారు. ఒకపక్క ఉపాధ్యాయులను విద్యార్థులకు పాఠాలు బోధించకుండా అధికారులు బోధనేతర పనులతో నిమగ్నం అయ్యేలా చేస్తూ మరోపక్క ఫలితాలు రాలేదని ఉపా ధ్యాయులను నిందించడం అత్యంత బాధాకరం అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపా ధ్యాయులపై ఒత్తిడి తగ్గుతుందని ఆశించినప్పటికీ మరింత పెరిగిందని ఇంతకుముందు కేవలం ఒక అధికారి మాత్రమే ఉపాధ్యాయులపై ఒత్తిడి చేసే వారిని ఇప్పుడు రాష్ట్రస్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు ఉపాధ్యాయులపై తీవ్రవత్తిడిని తీసుకొస్తూ ఇబ్బంది పెడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం దీనిపై సమీక్ష చేసి ఉపాధ్యా యులపై ఒత్తిడిని తగ్గించాలని బోధ నేతర పనుల నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు.

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

రామచంద్రపురం,నవంబర్ 28 (వార్తాప్రభ) : ప్రము ఖ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సామాజిక తత్వవేత్త,మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు రామచంద్రపురం నియోజక వర్గంలోని కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన నిర్వహించారు. రామచంద్రపురం నియోజవర్గంలోని ద్రాక్షారామం కూడలి, రామచంద్రపురంలోని ఉమ్మడి పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు,కూటమి నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు,చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాల పీడిత ప్రజల కోసం ఎనలేని సేవలు, త్యాగాలు చేశారని గుర్తు చేశారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం, స్త్రీ జాతి అభ్యున్నతి, విద్య కోసం అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. సామాజిక న్యాయం, విద్య,మహిళా సాధికారత లక్ష్యంగా పూలే చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాలు యావత్ భారతదేశానికి స్ఫూర్తి దాయకంగా, భావితరాలకు,నేటి ఆధునిక సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అనటం అతిశయోక్తి కాదన్నారు. అలాగే కుల వ్యవస్థ నిర్మూలన కోసం, మహిళా లోకం అభివృద్ధి కోసం 'సత్యశోధక్ సమాజ్' ను పూణేలో స్థాపించి ఎనలేని సేవలు అందించారన్నారు. పూలే ఆశయాలు, ఆదర్శాలు పాటించడం ద్వారా సమ సమాజాన్ని సాధికారతను సాధించగలమని రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచుమర్తి బాబురావులు అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి మద్దతుగా 108

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఎల్బీనగర్,నవంబర్ 28 (వార్తాప్రభ) : తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రతి మండలానికి రెండు108 అంబులెన్స్‌లు కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో మాడ్గుల, కడ్తాల,వెల్దండ మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు 108అంబులెన్స్‌లు కేటాయిం చారని కేఎన్ఆర్ సేవావదళం అధ్యక్షుడు బాబా తెలిపారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతను వెల్లడిస్తోందని ఆయన అన్నారు.

లక్ష్మీపురం సాయిబాబా ఆలయంలో అఖండ అన్న సమారాధన

కృత్తివెన్ను,నవంబర్ 28 (వార్తాప్రభ) : మండల పరిధిలో గల లక్ష్మీపురం లాకు సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో భక్తులకు గురువారం అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రహదారి సమీపంలో ఉన్న బాబా ఆలయంలో ప్రతి గురు వారం దాతల సహకారంతో సుమారు 50 వారాలుగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అందే రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పులగం రామానుజరావు సీతామహాలక్ష్మి దంపతుల కుమార్తె అయిన ప్రణవి పుట్టినరోజు సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య శిరిడి సాయిబాబాను దర్శించుకున్నారు. మొదటిసారిగా ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పిన్నింటి రత్తయ్యను ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి సహకరించాల్సిందిగా వారిని కోరారు.ఈ కార్యక్రమంలో కొప్పర్తి రంగారావు, శ్యామలాస్టూడియో బుజ్జి కొప్పర్తి ఏసు, మణికంఠ, రాంబాబు, సాయి శివకృష్ణ, సత్తిబాబు, మహిళా సేవా కమిటీ వారు, ఆలయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు మరియు భక్తులు పెద్ద ఎత్తున బాబాను దర్శించుకుని అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

యనమలకుదురు మస్జీద్ ఏ ఫైజ్ నిర్వహణ మస్జిద్ కమిటీ కి కొనసాగింపు.. తొలగిన ఉత్కంఠ

- 17-10-24 నాటి ఆర్డర్ ఫోర్స్ లో పెడుతూ మస్జిద్ కమిటీ వారిని 27-03-24 నాటి యథా స్థానం కొనసాగీస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

పెనమలూరు,నవంబర్ 28 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా, పెనమలూరు నియోజకవర్గం, యనమలకుదురు లో ఉన్న మస్జిద్ ఏ ఫైజ్ అధ్యక్షుడు ఆశ్రాఫ్ ఈరోజు మజీద్ వద్ద మీడియాతో మాట్లాడుతూ గతంలో మార్చి మాసంలో ఉన్న స్థితిని అనగా అదే కమిటీని కొనసాగించాలని గౌరవ నాయస్థానం తెలిపినట్లుగా ఆయన తెలియజేశారు.ఈ విషయమై కోర్టు ఉత్తర్వులు సైతం దిక్కరిస్తూ వక్ఫ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యధా స్థానం అంటే పాత కమిటీ కొనసాగించాలని పాత కమిటీ ఆధ్వర్యంలో మసీదు ఈద్గా నిర్వహించాలని కోర్టు చాలా స్పష్టంగా తెలియజేసిందని దీనికి సంబంధించిన వివరాలు హైకోర్టుకు సంబంధించిన వెబ్సైట్ నందు పొందుపరచడం జరిగిందని ఆయన తెలిపారు. ముందు నుంచి కూడా పాత కమిటీ కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇస్తున్నా సరే వక్ఫ్ అధికారులు కోర్టు ఉత్తర్వులను పాటించకపోవడం కోర్టును ఆశ్రయించడం జరిగిందని తిరిగి తమ కమిటీని కొనసాగిస్తూ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసినట్లుగా మస్జిద్ ఏ ఫైజ్ అధ్యక్షుడు ఆశ్రఫ్ తెలియజేశారు.

డిసెంబర్ 1న యాదవ కార్తీక వనభోజనాలు

- యాదవ సంఘ జిల్లా అధ్యక్షులు రాచగర్ల వెంకట్రావు

మార్కాపురం,నవంబర్ 28 (వార్తాప్రభ) : డిసెంబర్ నెల ఒకటో తేదీన ఒంగోలు సమీపంలోని కొత్తపట్నం సముద్రం ఒడ్డున నల్లూరి గార్డెన్స్ లో జిల్లాస్థాయి యాదవ కార్తిక వనభోజనాల నిర్వహిస్తున్నట్లు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు రాచగర్ల వెంకట్రావు యాదవ్ తెలిపారు. గురువారం జిల్లా పర్యటనలో భాగంగా డివిజన్ కేంద్రమైన మార్కాపురంలోని బీసీ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎనిమిది సార్లు జిల్లా స్థాయి కార్తిక వనభోజనాలను నిర్వహించామని ప్రతిసారి సుమారు పదివేల మంది యాదవ సోదరులు జిల్లా నలుమూల నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని ఈ దఫా సమయాభావం వల్ల జిల్లా అంతటా తిరగలేకపోతున్నామని ఈ విషయాన్ని జిల్లాలోని ప్రతి ఒక్క యాదవ సోదరుడు గమనించి మన ఐక్యత చాటడంలో భాగంగా డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు పూజా కార్యక్రమం తో మొదలవుతున్నటువంటి యాదవ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. యాదవ సంఘం జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ గతంలో జిల్లా యాదవ సంఘానికి అధ్యక్షుడిగా పని చేసినటువంటి సిరిపురం వెంకట్రావు ఆధ్వర్యంలో జిల్లాలోని యాదవులందరూ ఒక తాటిమీద నడిచారని అప్పటినుంచి యాదవుల్లో ఐక్యత భావం పెంపొందించింది సిరిపురం వెంకట్రావు మాత్రమేనని తెలియజేశారు.. జిల్లాలోని మార్కాపురం డివిజన్ తో పాటు చీరాల కందుకూరు డివిజన్లో నుంచి యాదవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.. గతంలో మార్కాపురం డివిజన్ నుంచి సుమారు 50 మంది ఈ వనభోజనాలకు యాదవ సోదరులను తరలించే బాధ్యత తీసుకొని సుమారు 50 వెహికల్స్ లో వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసే వారిని పిఎల్పి యాదవ్ గుర్తు చేశారు.. ఈ విలేకరుల సమావేశం అనంతరం శ్రీశైల మహా క్షేత్ర మల్లన్న వద్ద అభిషేకంలో ఉంచినటువంటి పవిత్ర వస్త్రంతో నూతన జిల్లా అధ్యక్షుడు సిరిపురం వెంకట్రావు యాదవ్ గారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యాదవ సంఘం నాయకులు గోల్ల వెంకటేశ్వరరావు యాదవ్, రిటైర్డ్ డి ఇ చల్లా లక్ష్మీనారాయణ యాదవ్,నాగేశ్వరరావు యాదవ్, మార్కాపురం బీసీ సంఘం అధ్యక్షులు కాటంరాజు దేవస్థాన కమిటీ కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్, మెట్ల చెంచయ్య యాదవ్, నాగం రామకృష్ణ యాదవ్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక విప్లవకారులు "మహాత్మా" జ్యోతిరావు ఫూలే

- బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్

మార్కాపురం,నవంబర్ 28 (వార్తాప్రభ) : సాంఘిక విప్లవకారులు జ్యోతిరావు పూలే వర్ధంతి మార్కాపురం బీసీ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతి బా పూలే అని కొనియాడారు. వారు జన్మించిన 1827 వ సంవత్సరం నాటికి దేశంలో మను ధర్మం నాలుగు పాదాల నడుస్తున్న పరిస్థితుల్లో కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్నది. సమాజంలో పురుషులకు సమానంగా ఏమాత్రం అవకాశాలు పంచుకునే పరిస్థితి స్త్రీలకు లేదని ఈ దురాగతాన్ని గమనించినటువంటి పూలే బాలికలను పాఠశాలకు పంపడం కోసం చాలా ప్రయత్నాలు చేశారు. మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసినటువంటి విషయాన్ని ఆనాటి సమాజం జీర్ణించుకోలేకపోవడంతో ఊర్లో వాళ్ళందరూ కూడా ఫూలే తండ్రికి ఫిర్యాదు చేశారు. దాంతో తండ్రి వివాహితుడైన పూలేను ఇంటి నుంచి బయటకు వెళ్లగొట్టడం జరిగింది. అయితే ఆయన ఏమాత్రం బెదరక తన ఇంటిని ఒక విద్యాలయంగా మార్చి నిరక్షరాశ్యురాలైన తన భార్య సావిత్రిబాయి పూలే కు తానే చదువు నేర్పి ఆమెను మొట్టమొదటి భారత దేశపు మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారు.. మతం ద్వారా తాము ఎంత మోసానికి గురవుతున్నామో బడుగు వర్గాలకు తెలియజేయడానికి "తృతీయ రత్న "వంటి నాటకాలు అనేక కవితలు రచించారు. ఆయన రచించిన "గులాం గిరి" వంటి గ్రంథాలు సమకాలిన సమాజపు పోకడలకు అద్దం ప.. వితంతువులకు అనాథ మహిళలకు శిశువులకు శరణాలయాలు స్థాపించారు.. జ్యోతిబాపూలే దంపతులు అన్ని వర్గాల విజ్ఞాన వికాసాల కోసం "సత్యశోధన సమాజం" వంటి సంస్థలను స్థాపించారు. ప్రముఖ కార్మిక ఉద్యమ పితామహుడు అయినటువంటి "లోకండే "వంటి వారు ఫూలే గారికి అనుచరులుగా మారారన్నారు. జ్యోతిబాపూలేను రాజ్యాంగ రచయితల్లో ఒకరైనటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఒక ఆదర్శమూర్తిగా గురువుగా పేర్కొని గౌరవించినటువంటి సందర్భాలు ఉన్నాయని పి.ఎల్.పి. తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే కు ఈరోజు వర్ధంతిని నిర్వహిస్తూ మార్కాపురం ప్రాంత బీసీలకు ఎదురవుతున్నటువంటి అనేక సమస్యల పట్ల బీసీ భవన్ అండగా నిలుస్తుందని, క్రిమిలేయర్ సర్టిఫికెట్ విషయంలో బీసీలు ఎదుర్కొన్న సమస్యల పట్ల తమను సంప్రదిస్తే వారికి అండగా నిలబడి న్యాయం చేస్తామని తెలియజేశారు. బీసీ సంఘం అధ్యక్ష, కోశాధికారులు గోసు వెంకట సుబ్బారావు యాదవ్, చంద్రగిరి పురుషోత్తం మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహాన్ని శాశ్వత భవనంలో ఏర్పాటు చేయడానికి కృషి చేయవలసిందిగా వారు మనవి చేశారు...జ్యోతిబాపూలే కు నివాళులర్పించినటువంటి వారిలో మెట్ల చెంచయ్య యాదవ్,సంగా వెంకటయ్య, ఆంకారావు,రాంబాబు ముదిరాజ్, నాగం రామకృష్ణ వెంకటేష్, కే శివ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

కాలనీలలోని సమస్యల సత్వర పరిష్కరంకు చర్యలు : శాసనసభ్యులు అరిక పూడి గాంధీ

శేరిలింగంపల్లి,నవంబర్ 28 (వార్తాప్రభ) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు తో సమావేశమై ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమ-స్య చర్యలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గా ని కోరగా.. వారు తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి,డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఇప్పటికే డివిజన్ పరిధిలో అనేక సమస్యలను పరిష్కరించామని,ఇంకా ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి నరేంద్ర రెడ్డి,నవోదయ కాలని అధ్యక్షులు వేంకటేశ్వర రావు,నవోదయ కాలని వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదిత్య కళాశాలలో అవయవదానంపై అవగాహన కార్యక్రమం

కాకినాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డాక్టర్ డి.వి.రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ వారిచే అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. "మనం మరణించిన తర్వాత కూడా జనం మనల్ని గుర్తుపెట్టుకోవాలంటే చదవదగ్గ పుస్తకాలు రాయాలి లేదా రాయదగ్గ పనులు చేయాలి" – అన్న చందాన అవయవదానంతో మరొకరి జీవితంలో వెలుగునింపుతూ మరణం సంభవించినా మృత్యుంజయుడిలా బ్రతకమంటూ ఆదిత్య స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ కళాశాలలో అవయవదానం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.వి.రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామస్వరూప్ జవహర్, ప్రముఖ సంఘ సేవకులు, ఆర్గాన్ డొనేషన్ పిఆర్ఓ పాలడుగు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారుపాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ ఎండి షాహిద్దీన్ మాట్లాడుతూ మన అవయవాలు మరొకరికి జీవితాన్ని ఇస్తుంటే అంతకంటే ఆనందం మరొకటి ఉండదని అన్నారు. రక్తదానం,నేత్రదానం పట్ల ప్రజలలో అవగాహన ఉన్నదని ఇప్పుడు అవయవ దానంపై అవగాహన కలిగించడం గొప్పపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా డా.డి. వి. రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. పి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏ స్థితిలో ఏ అవయవాలను దానం చేయవచ్చునో విద్యార్థులకు వివరించారు. స్నేహ హాస్పిటల్ డాక్టర్ జవహర్ మాట్లాడుతూ మాట్లాడుతూ తోటివారికి సహాయం చేయడంలో ఆనందం ఉన్నదని విద్యార్థి యవత ఆరోగ్యంగా ఉంటూ అవయవదానం చేయడంలో ముందుండాలని అన్నారు. అవయవదానంపై అపోహలు వద్దు అని అవగా హన చాలా అవసరమని అన్నారు. మానసికంగా దృఢంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మరణించిన తర్వాత మానవ శరీరం వృధా కాకూడదని శరీరంలో పనికివచ్చే అవయవాలు దానం చేయాలనే ఆలోచన అందరిలో కలగాలని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నవారితో అవయవదాన ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్.బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషా రెడ్డి, డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రటరీ ఎన్. సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జట్ల గణేష్, ఎంబీఏ విభాగాధిపతి పి.గంగాధర్ , ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారి టి.తేజేశ్వరరావు,బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

గుడివాడ బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి..

గుడివాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) : గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమాలను గురువారం ఉదయం నిర్వహించారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులోని పూలే దంపతుల విగ్రహం వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు దారం నరసింహారావు, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పొంగిలేటి జయరాజు, కంచర్ల సుధాకర్, దివంగత జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మహిళల ఉద్ధరణ అలాగే బాలికల విద్యాభివృద్ధికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. నేటి సమాజంలో మనమందరం పూలే అడుగుజాడల్లో నడుస్తూ దేశ ఉన్నతిలో భాగస్వాములు కావాలని కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. బీసీ సంఘం అధ్యక్షుడు దారం నరసింహారావు మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు, అంటరానితనం రూపుమాపేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషిని భరతజాతి ఎన్నటికీ మరువద్దన్నారు. కూటమి ప్రభుత్వంలో గుడివాడలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని.. రానున్న రోజుల్లో ప్రజలకు బీసీ కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి వస్తుందని ఈ సందర్భంగా నరసింహారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు, గులిపల్లి ప్రభాకరరావు, వంగపండు బ్రహ్మాజీ, చింతలూరి సత్యనారాయణ, సబ్బాని రంగారావు, కర్నాటి రాంబాబు, పోతురాజు ప్రసాద్, కావేటి శేషు, మాలమహానాడు అధ్యక్షుడు తంటేపూడి అనిల్ బీసీ సంఘ నాయకులు మరియు దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయాలు,మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న వంట బిల్లులు, జీతాలు, వెంటనే విడుదల చేయాలి

- గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ బెత్ రాణి

గన్నవరం,నవంబర్ 28 (వార్తాప్రభ) : ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్కూల్ ఆయాల ఐదు నెలల పెండింగ్ జీతాలు, మరియు మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న వంట బిల్లులు,జీతాలు వెంటనే విడుదల చేయాలి అని గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి.ఈరోజు ప్రభుత్వ స్టేట్ డైరెక్టర్ గారికి సమస్యలతో కూడిన అర్జీని ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.పాఠశాలలో ఆయాలకు గత ఐదు నెలల నుండి జీతాలు పెండింగ్లో ఉండటం వలన చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు, దీనివలన కొన్నిచోట్ల పని మనివేసే పరిస్థితి ఉంది అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఐదు నెలల పెండింగ్ జీతాలు వెంటనే వారి అకౌంట్లో వేయాలి. ఆయాల జీతాలు ప్రతినెల జీతాలు పెండింగ్లో లేకుండా వెయ్యాలి.ఆయాలకు అత్యవసర పరిస్థితులలో నెలకు ఒక రోజు సెలవు ఇవ్వాలి. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వందమంది దాటిన విద్యార్థుల సంఖ్యను బట్టి ఆయాలను అదనంగా నియమించాలి.వీరికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి.మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి,. అదేవిధంగా మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు ప్రధానంగా పెండింగ్లో ఉన్న వంట బిల్లులు,జీతాలు వెంటనే విడుదల చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం2పథకం క్రింద మధ్యాహ్న భోజన కార్మికులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలి, కేంద్ర ప్రభుత్వం పీఎం పోషణ క్రింద పెంచిన వంట బిల్లులు చాలా తక్కువగా ఉన్నాయని, ప్రస్తుతం ఉన్న ధరలకు పైసల లో పెంచిన వంట బిల్లులకు చాలా తేడా ఉందని, ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు ప్రైమరీ తరగతివిద్యార్థులకు15రూపాయలు,ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 20 రూపాయలు ఇవ్వాలి, వీరికి ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితేమెడికల్ ఇన్సూరెన్స్, భీమా సౌకర్యం కల్పించాలి,అని ప్రభుత్వన్ని కోరినట్లు ఆమే తెలిపారు.

గుడివాడ రూరల్ మండల ఇన్ఛార్జి, మండల అధ్యక్షులు శీలం శంకర్ రావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో క్రియశీలక సభ్యుల ప్రధమ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం.. ఈ సందర్భంగా మండలంలోని భూత్ కమిటీలు, శక్తి కమిటీలు మరియు గ్రామాల లోని రూరల్ సమస్యలు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమావేశం లో ముఖ్య అతిథులు గా జిల్లా కన్వీనర్ సూర్య గాంధీ, జిల్లా జనరల్ సెక్రటరీ అంగడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) :

రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యానికి మద్దతు ధర..

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల.. • దళారులను ప్రోత్సహించవద్దని రైతులకు మంత్రి సూచన..
- ఎమ్మెల్యేలతో కలిసి కృష్ణా జిల్లాలో పర్యటించిన మంత్రి నాదెండ్ల.. • రైతులకు ఎలాంటి సమస్య ఉన్నా తనను నేరుగా సంప్రదించవచ్చు..

గుడివాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) : రైతు సేవా కేంద్రాల ద్వారా పంటను ప్రభుత్వానికి విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు సూచించారు. గురువారం మంత్రి కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా గుడివాడ నియోజకవర్గం శాసన సభ్యులు వెనిగండ్ల రాము, పామర్రు నియోజకవర్గ శాసనస భ్యులు వర్ల కుమార్ రాజాతో కలసి నియోజకవర్గం లోని బొమ్ములూరు, గుడ్లవల్లేరు గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ధాన్యం రాశులను పరిశీలించి రైతుల ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అధిక తేమశాతం సాకుతో మిల్లర్లు మద్దతు ధరలో కోత విధిస్తున్నారని, దీనితో రైతులు ఎంతో నష్టపోతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అట్టి మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి సమస్య ఉన్నా తనను ఫోన్లో నేరుగా సంప్రదించవచ్చని, తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా ముందుకు తీసుకువెళుతున్నామని, 24 గంటల లోపే రైతులకు ధాన్యం నగదు వారి ఖాతాలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలను తీసుకొచ్చిందని తెలుపుతూ జిల్లా వ్యాప్తంగా రైతుకు నచ్చిన మిల్లుకు తమ ధాన్యం అమ్ముకోవచ్చన్నారు. అదేవిధంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గతంలో ఉన్న 17 తేమ శాతం నిబంధనను కొంతమేర సడలించామని, కేవలం ఐదు కేజీల తరుగుతో 24 శాతం వరకు తేమశాతం వెసులుబాటు కల్పించినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేసేందుకు వాహనాలకు జిపిఎస్ వ్యవస్థ లేకపోయినా లారీలు, ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణాకు అవకాశం కల్పించామని, దీని ద్వారా అవసరం మేరకు జిల్లా పరిధి దాటి కూడా వాహనాలను ఉపయోగించుకోవచ్చన్నారు. మిల్లర్లు సైతం చాలా మంది గతంలో బ్యాంకు గ్యారంటీ చెల్లించలేదని, వారికి 1:2 నిష్పత్తి పద్ధతిలో వెసులుబాటు కల్పించామన్నారు. దళారులకు పంటను అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవస్థ ద్వారా ధాన్యాన్ని విక్రయించుకుని కనీస మద్దతు ధర పొందాలని మంత్రి సూచించారు. తొలుత మంత్రి స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము నివాసంలో పౌరసరఫరాలు, వ్యవసాయ, రెవిన్యూ తదితర శాఖల అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి వి పార్వతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ సృజన, స్థానిక నాయకులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

జ్యోతీరావు పూలే ఆశయాలను నెరవేర్చాలి - వర్ధంతి సభలో వక్తలు..

గుడివాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) : సమాజ సంస్కరణకు, స్త్రీ విద్యకు ఎంత గానో పాటుపడిన జ్యోతిరావు పూలే ఆశయాలను ఈ నాటి పాలకులు, ,ప్రజలు నెరవేర్చాలని అక్కినేని నాగేశ్వర రావు కళాశాల విశ్రాంత చరిత్రోధ్యాపకులు కోగంటి గాంధీ బాబు పేర్కొన్నారు. గుడివాడ పట్టణ సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో లంక సురేంద్ర అధ్యక్షత న గురువారం స్థానిక సి ఐ టి యు భవనం లో జరిగిన సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సభలో ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. సి. ఐ. టి. యు. జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ ఆనాటి సమస్యలు నేటికీ అలానే ఉండడం విడ్డూరమన్నారు. ఇంకా పలువురు వక్తలు మాట్లాడుతూ అందరికీ చదువుకునే హక్కును కలిగించాలని, స్త్రీ, బాలికా విద్యను ప్రోత్సహించాలని, అలాగే ముఖ్యంగా ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని, రైతు సమస్యలను పరిష్కరించాలని కోరారు.. ఇందులో కవులు వసుధ బసవేశ్వర రావు, కృష్ణ కిషోర్, బి.వి.శ్రీనివాసరావు, ఏ.పి బిల్డింగ్ అండ్ కంస్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కొమ్ముల సురేష్, ప్రజా గాయకుడు పి .ప్రభుదాస్, సింగవరపు రాంబాబు, సింగవరపు రాజు, అవిర్నేని వెంకటేశ్వర రావు, చోడవరపు రూప తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ నియోజకవర్గం బీసీ సంఘం ఆధ్వర్యంలో.. :
గుడివాడ నియోజకవర్గం బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 134 వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజవర్గ అధ్యక్షులు అగస్తి ఆది విష్ణు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ కె సయ్యద్, బీసీ నాయకులు, సీనియర్ జర్నలిస్టు బండారు రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు దొండపాటి కృష్ణారావు, చింతలూరి సత్యనారాయణ, సింగవరపు ప్రభాకర్.. గులిపల్లి ప్రభాకర్ రావు, ఎమ్మార్ మోహన్ రావు, రావులకొల్లు సుబ్రహ్మణ్యం, నున్న గణేష్ బాబు, మండాడి శ్రీను, నైనవరపు శేషు, తమ్మినేని రామ్మోహన్ రావు, చింతాడ నాగూర్, నగేష్ కళ్ళపు ఫణి కుమార్, పోతురాజు దుర్గ ప్రసాద్, నిడుమోలు ఓంకార్, కలవగుంట శ్రీనివాసరావు, గండికోట నాగరాజు, యోషయ్య సబ్బాని రంగారావు, మూడేడ్ల ఉమా, చల్లా కొండయ్య, చెరుకూరి ఏసుబాబు, పుల్లేటికుర్తి కృష్ణ, వినయ్, ప్రసాద్, నాగ రాజు తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొని.. పూలే గారి దంపతులకు నివాళులు అర్పించి సంఘ సేవలు కొనియాడారు.

గుడివాడ పట్టణ సమగ్ర అభున్నతే లక్ష్యంగా ఉదయపు పర్యటనలు.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- పలు ప్రాంతాల్లో మోటార్ బైక్ పై పర్యటిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.. "మీకోసం మీ వెనిగండ్ల" నాలుగో రోజు ఉదయపు పర్యటనలు.. గుడివాడ పట్టణ సమగ్ర అభ్యున్నతికి ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి: ఎమ్మెల్యే రాము

గుడివాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిర్వహిస్తున్న "మీకోసం మీ వెనిగండ్ల" ఉదయపు పర్యటనలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. పట్టణంలోని బస్టాండ్ సెంటర్, మార్కెట్ సెంటర్, ఎన్టీఆర్ స్టేడియం ఏరియా, మెయిన్ రోడ్డులలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మోటార్ బైక్ పై గురువారం ఉదయపు పర్యటనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలు మరియు కార్మికులు పలు సమస్యను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని.. ప్రజానీకానికి ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. పర్యటనల్లో భాగంగా ప్రజలతో ఎమ్మెల్యే రాము ముఖాముఖిగా మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం.. అధికారులు.. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గుడివాడ పట్టణ సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా ఉదయపు పర్యటనలు నిర్వహిస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాము ఉదయపు పర్యటనలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

నాటుసారా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

- అనధికారికంగా మద్య అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్ • రెండు సారా కేసులు , ఒక బెల్ట్ కేస్

మైలవరం,నవంబర్ 28 (వార్తాప్రభ) :నాటుసారా అమ్ముతున్న వ్యక్తి ని అలాగే అనధికారికంగా మద్య అమ్ముతున్న మహిళ ను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ జె.శ్రీనివాస్ గురువారం తెలిపారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మైలవరం పరిధి లో ES-TF విజయవాడ వారితో కలిసి చేసిన దాడులలో జి.కొండూరుమండలం చెరువు మాధవరం గ్రామంలో వేముల రమణ అనే వ్యక్తి అనధికారి కంగా మద్యం అమ్ముతుండగా అరెస్ట్ చేసి ఆరు (180మిల్లీ లీటర్ల)మద్యం సీసాలను సీజ్ చేశామన్నారు.రెడ్డిగూడెం మండలం ఓబుళాపురం గ్రామంలో వేముల ముసయ్య అనే వ్యక్తి వద్ద ఆరు లీటర్ల సారా,పరికెల కోటేశ్వరరావు అనే వ్యక్తి నుంచి 2 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఇద్దర్ని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం జైలు పంపించడం జరిగింద న్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల విజేత.. ఆదిత్య విద్యా సంస్థల విద్యార్థి..

గుడివాడ,నవంబర్ 28 (వార్తాప్రభ) : సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతను అభినందించిన.. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా! ఎన్ శేషా రెడ్డి, సెక్రటరీ డా! ఎన్ సుగుణ రెడ్డి మరియు అకడెమిక్ డైరెక్టర్ డా! బి ఇ వి ఎల్ నాయుడు గారు, ప్రిన్సిపల్ చిట్టూరి రవీంద్ర బాబు లు.. ఈనెల 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని సేలంలో జరిగిన సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆదిత్య డిగ్రీ కళాశాల, గుడివాడ బివిస్సీ (ఏ.ఐ.) మొదటి సంవత్సర విద్యార్థి పెద్ది జాన్ బాబు బంగారు పతకం సాధించారు. 74 కిలోల శరీర బరువు విభాగంలో పాల్గొన్న జాన్ బాబు.. పోటీల్లో అన్ని విభాగాల్లో కలిపి 617 కిలోల బరువునేత్తి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా చైర్మన్ డా॥ ఎన్ శేషా రెడ్డి మాట్లాడుతూ.. జాన్ బాబు బంగారు పతకం సాధించడమే కాక.. పోటీల్లో దక్షిణ భారతదేశ స్ట్రాంగ్ మెన్ అవార్డు కూడా పొందడం గర్వ కారణం అన్నారు. క్రీడాకారులను ఆదిత్య విద్యా సంస్థలు ప్రోత్సహిస్తుందన్నారు. ప్రధానంగా ప్రతిభగల క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా పతకాలు గెలుచుకునేలా వారికి ప్రోత్సాహం ఇస్తున్నామని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సి హెచ్ రవీంద్ర బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు, వైస్ ప్రిన్సిపల్ ఆలియ బేగం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే శ్రీనివాస్, జీవన్, రాధాకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోవుల అక్రమ రవాణా అడ్డగింత..

చల్లపల్లి : అవనిగడ్డ,నవంబర్ 28 (వార్తాప్రభ) : గోవుల అక్రమ రవాణాను చల్లపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి.మనోజ్ కుమార్, పోలీసు సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలుకు చెందిన వ్యక్తులు చల్లపల్లి పరిసర ప్రాంతాల నుంచీ అక్రమ రవాణాకు పాల్పడ్డారు. గోవుల అక్రమ రవాణాపై పక్కాగా అందిన సమాచారం మేరకు డాక్టర్ మనోజ్ కుమార్, పోలీసు సిబ్బంది సహాయంతో నడకుదురు కరకట్టపై కాపలాకాసి ఆవులను తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. ట్రక్కు వాహనంలో నాలుగు ఆవులు, ఒక దూడను పెనుగంచిప్రోలు తరలిస్తున్నారు. వాటిలో వట్టిపోయిన ఆవులు రెండు, ఒక చూడి ఆవు, ఒక పాడి ఆవు, ఒక దూడ ఉన్నట్లు డాక్టర్ మనోజ్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోవధ నిషేధము మరియు పశుసంరక్షణ చట్టం– 1977 ప్రకారం గోవధను నిషేధించటమైనదన్నారు. పశువులను రవాణా చేయాలన్నా నిర్దేశించిన నిబంధనలు పాటించాల్సి ఉంటుందనీ, వట్టిపోయిన పశువులను పశువైద్యులు పరీక్షించి సర్టిపై చేయాల్సి ఉంటుందని చెప్పారు. అక్రమ రవాణా చేస్తున్న వాటిలో చల్లపల్లి నుంచీ రెండు ఆవులు, పాత నడకుదురు నుంచీ ఒకటి, మోపిదేవి నుంచీ ఒకటి ఉంది. అక్రమ రవాణాను అడ్డుకున్న అధికారుల బృందం వాహనాన్ని చల్లపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఫిర్యాదు మేరకు గోవులను అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.సుబ్రహ్మణ్యం తెలిపారు, గోవులను గోశాలకు తరలించనున్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన మహాత్మ జ్యోతిరావు పూలే

విస్సన్నపేట,నవంబర్ 28 (వార్తాప్రభ) : సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కుల కొరకు అనితర సాధ్యమైన పోరాటం చేయటమే గాక మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మన మహాత్మ జ్యోతిరావు పూలే అన్నది సర్వత్రా తెలిసిందే. ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక రెడ్డిగూడెం రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ప్రాంగణంలో బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు మొత్తం శెట్టి శ్రీనివాస రావు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిలోదరణకు కృషి చేయటమే గాక 18 73 సెప్టెంబర్ 24న పోలేతన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక సమాజ్ ను ఏర్పాటు చేయటం జరిగింది. దళిత గిరిజన బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు కులాల ప్రజలు చేరవచ్చు అని చెప్పటమే కాక లాగ్రేంజ్ లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడటం, అతని భార్య సావిత్రిబాయి పూలే భారత దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలుగా తక్కువ కూడా ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలు కూడా చేసి విజయం సాధించడం అంతేకాకుండా పూలే బాలికల కొరకు మొదటి పాఠశాలను 18 48 సంవత్సరంలో పూణేలో ప్రారంభించడం వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించడం భారతదేశ బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించిన ఘనత వారికే దక్కిందని పాల్గొన్న పెద్దలు తెలియజేశారు.

CHANGE OF NAME

I, **LEELABAI MOHANSINGH (Old Name), W/o. Buduguri Kesava Rao,** R/o. Flat No.13, Lotus Land Mark, 6th Road, Sector-1, Kedareswarapeta, Vijayawada, NTR District-520003, A.P. India. I have changed my name as **BUDUGURI LEELA (New Name), W/o. Buduguri Kesava Rao.** Hereafter my name is known as **BUDUGURI LEELA (New Name), W/o. Buduguri Kesava Rao.**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188